teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 344 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 17 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## అవినీతి అధికారులపై దూకుడు పెంచిన ఏసీబీ

అన్ని శాఖల్లో అవినీతి అధికారులపై ఏసీబీ ఫోకస్

వంద రోజుల్లో 55కి పైగా ఏసీబీ కేసులు నమోదు




హైదరాబాద్, ఏప్రిల్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అధికారుల పట్ల ఏసీబీ దూకుడు పెంచింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడుతున్న వారి పనిపడుతోంది ఏసీబీ. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదిస్తున్న వారినే లక్ష్యంగా చేసుకుని ఏసీబీ ముందుకు సాగుతోంది. పోలీసులు, రెవెన్యూ అధికారులు ఎవరీని కూడా ఏసీబీ అధికారులు విడిచిపెట్టడం లేదు. అవినీతికి పాల్పడుతున్న అధికారులను ట్రాప్ చేసి

మిగతా 2 లో

# పసిడి ధరలు ధగ ధగ



ఆల్ టైం అత్యున్నతస్థాయికి చేరిన బంగారం ధర

మార్కెట్‌లో మర్మోగిపోతున్న బంగారం రూ. 76వేలు, వెండి రూ.845 ధరలు

గతమేన్నాడూ లేనంతగా తారా స్థాయికి చేరుకున్న వైనం



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 16 (తీన్మార్ న్యూస్): గతానికి భిన్నంగా మండుతున్న ఎండలు భగభగ మంటూ మడుతుండగా, అదేస్థాయిలో బంగారం ధరలు విపణిలో ధగధగ మంటున్నాయి. విపణిలో పసిడి ధరలు పట్టా పగ్గాల్లేకుండా పరుగులు పెడు తుండడంతో పసిడి ప్రియులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇటీవల కాలంలో రోజుకో రికార్డు బద్దలుకొడుతూ అట్టహాసం చేస్తు దడంతో మనసు మీదకు తీసుకు న్న గృహిణులు గుటకలేన్నారు. వరుసగా వారం రోజులుగా మును పెన్నడూలేని మరో స్థాయికి చేరుకు న్నాయి. ఈ క్రమంలోనే శు క్రవారం కనీవినీ ఎరుగని రీతిలో తులం 24 క్యారెట్ బంగారం ధర రూ.78,000 మార్కును దాటింది. బులియన్ మార్కెట్లో తొలిసారి 10 గ్రాములు రూ.73,350 పలికింది. గతంతో పోల్చితే ఒక్కరోజే రూ.1,050 ఎగబాకడం గమనార్హం.

**స్పాట్ మార్కెట్లో రూ.76వేలకు..**

బంగారం మార్కెట్ లో స్థానిక పన్నులతో కలిపితే తులం పుత్తడి మంగళవార రూ.76వేలకు చేరుకుంది. మంగళవారం కొద్దిగా తగ్గి ఒకానొక దశలో 10 గ్రాములు రూ.76000గా నమోదైనట్లు మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. ఇక ఫ్యూచర్ మార్కెట్లలోనూ పసిడి కాంతులు విర జిమ్ముతున్నాయి. వెండి ధరలూ వెలిగిపోతున్నాయి... వెండి ధరలూ

మిగతా 2 లో



# గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ

గల్ఫ్ కార్మికుల సహాయార్థం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తాం

గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 16 (తీన్మార్ న్యూస్): గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ ఏజెంట్లకు చట్టబద్ధత ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పెట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ లో మంగళవారం గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను వారు సీఎం రేవంత్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు గల్ఫ్

మిగతా 2 లో

## ఒక్క రామభక్తుడిపై పోలీసుల లాఠీ దెబ్బ పడద్దు

సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డికి రాజాసింగ్ విజ్ఞప్తి

ప్రతియేటా శోభాయాత్రలో పోలీసుల వల్లే డిస్ట్రబెన్స్ ఏర్పడుతోందని హాట్ కామెట్స్



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 16 (తీన్మార్ న్యూస్): శ్రీరామనవమి శోభయాత్రలో పోలీసులు అత్యుత్సాహం చూపితే సహించేది లేదని బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. ప్రతియేటా శోభాయాత్రలో పోలీసుల వల్లే డిస్ట్రబెన్స్ ఏర్పడుతోందని హాట్ కామెట్స్ చేశారు. ఈసారి

మిగతా 2 లో



## రైతుబంధు, దళిత బంధు పథకాల్లో కమీషన్లు తీసుకోలేదు

నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

బీఆర్ఎస్ నేతల ఆరోపణలకు కడియం శ్రీహరి సవాల్

.. వివరాలు 2లో

# సివిల్స్ ఫలితాల్లో సత్తా చూపిన పాలమూరు మట్టి బిడ్డ

తొలి ప్రయత్నంలోనే అనన్య రెడ్డికి మూడో ర్యాంకు

ఆలిండియాలో థర్డ్ ర్యాంకు సాధించిన అనన్యకు అభినందనలు వెలువ



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 16 (తీన్మార్ న్యూస్): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన సివిల్స్ 2023 పరీక్ష బుధవారం విడుదలయ్యాయి. యూపీఎస్సీ సివిల్స్ ఫలితాల్లో పాలమూరు మట్టి బిడ్డ సత్తా చూపించింది. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన దోనూరు అనన్య రెడ్డి తొలి ప్రయత్నంలోనే మూడో ర్యాంకు సాధించింది. ఆలిండియాలో థర్డ్ ర్యాంకు సాధించిన అనన్య కు అభినందనలు వెలువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా దోనూరు అనన్య రెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా, అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామం మాది. ఢిల్లీ యూనివర్సిటీ

మిగతా 2 లో



ఇన్ని రోజులు డ్రంక్ అండ్ డ్రైవ్..

# ఇక ముందు డ్రగ్స్ అండ్ డ్రైవ్

డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలో డ్రగ్స్ అండ్ డ్రైవ్ పరీక్షలు

డ్రగ్స్ నివారనే లక్ష్యంగా రాష్ట్ర పోలీసులు నిర్ణయం

పరీక్షల కిట్లు సమకూర్చిన యాంటీ నార్కోటిక్స్ బ్యూరో

సాధారణంగా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తారని తెలుసు. తాగిన మత్తులో జరిగే ప్రమాదాల నివారణ, మందుబాబుల్లో పరివర్తన తీసుకురావడం కోసం ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే డ్రగ్స్ నివారణే లక్ష్యంగా పని చేస్తున్న తెలంగాణ పోలీసులు ఇప్పుడు ఆ దిశగా మరో నూతన కార్యక్రమానికి నాంది పలికేందుకు సిద్ధమయ్యారు.

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 16 (తీన్మార్ న్యూస్): డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలో ఇప్పుడు డ్రగ్స్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించాలని రాష్ట్ర పోలీస్ నిర్ణయించింది. మాదకద్రవ్యాలు వినియోగిస్తున్న వారిని, ప్రధానంగా గంజాయి తాగే వారిని గుర్తించడం కోసం ఎబోన్ యూరిన్ కప్ యంత్రంతో పరీక్షలు జరపాలని నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టీఎస్న్యాబ్) ఈ పరీక్షల కిట్లు సమకూర్చి అన్ని

మిగతా 2 లో



## కస్టడీలో ఉన్న ఢిల్లీ సీఎం అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు

షుగర్ లెవల్స్ పడిపోతున్నాయ్ తనిఖీ చేయించుకోవాలి

డాక్టర్ సంప్రదింపుకు అనుమతి కోరిన అరవింద్ కేజ్రీవాల్

కేజ్రీవాల్ అభ్యర్థనను వ్యతిరేకించిన ఈడీ

ఈ కేసు తదుపరి విచారణ ఏప్రిల్ 18కి వాయిదా

వివరాలు 2 లో

## ఈ నెల 18న ఎంపీ అభ్యర్థులకు బి ఫామ్ అందజేయనున్న కేసీఆర్

అదే రోజు సుధీర్ఘ సమీక్షా సమావేశానికి ఏర్పాట్లు

హైదరాబాద్, ఏప్రిల్ 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ భవన్ లో ఈనెల 18వ తేదీ గురువారం పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయనున్న పార్టీ అభ్యర్థులకు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బి ఫారాలు అందజేయనున్నట్లు ప్రకటించారు. అదే సందర్భంలో ఎన్నికల ఖర్చుల నిమిత్తం నియమావళిని అనుసరించి 95 లక్షల రూపాయల చెక్కును

మిగతా 2 లో






బాబా రాందేవ్, బాలకృష్ణల ప్రవర్తనను

## తప్పుపట్టిన సుప్రీం కోర్ట్

మీరేమీ అమాయకులు కాదంటూ మొట్టికాయలు వేసిన కోర్ట్

యాడ్ కేసు విచారణను ఏప్రిల్ 23కి వాయిదా

.. వివరాలు 2లో

# పసిడి ధరలు ధగ ధగ

**మొదటి పేజీ తరువాయి**

దౌడు తీస్తూ వేలిగిపో తున్నాయి. కిలో వెండి ధర రూ.84,500కు కాస్తంత తగ్గి మంగళవారం నాటికి చేరింది. సాధారణ కొనుగోలుదారులతో పాటు పారిశ్రామిక వర్గాల నుంచి పెరిగిన డిమాండే ధరల పెరుగుద లకు కారణమని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

**ధరల ధగ ధగ తో ఆందోళన...**

మార్కెట్ లో బంగారం ధరలు ఇలా పెరుగుతూపోతే వ్యాపారం సాగ దని జ్యుయెల్లర్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నడు స్తున్న ట్రెండ్తో అమ్మకాలు మందగించాయ ని ప్రముఖ ఆభరణాల వర్తక సంస్థ సెన్కో గోల్డ్ లిమిటెడ్ అంటున్నది. డిమాండ్ పడిపోయిందని కోల్ కత్తా చెందిన ఈ కంపెనీ పేర్కొంటున్నది. అయితే స్థానిక పండుగలతో మార్కెట్ కొంత పుంజుకోవచ్చన్న ఆశాభావం ఉన్నప్పటికీ లోక్ సభ ఎన్నికల దృష్ట్యా నగదుపై ఉన్న ఆంక్షలు తమ అమ్మకాలను ప్రభా వితం చేయవచ్చన్న అనుమానాల నూ వ్యక్తం చేశారు.

# ప్రారంభమైన నీట్ పీజీ 2024 రిజిస్ట్రేషన్ ప్రక్రియ



న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 16 (తీన్మార్ న్యూస్): నీట్ పీజీ 2024 రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏప్రిల్ 16 2024న ప్రారంభమైంది. నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్, ఎన్‌బీఈఎంఎస్. నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ – పోస్ట్ గ్రాడ్యుయేట్ (నీట్– పీజీ) 2024కు దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు మంగళవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఎన్‌బీఈ అధికారిక వెబ్‌సైట్ %అఫ్ఎశ్షుతీ.వ.వంబ.అఅ% లింక్‌ను పరిశీలించవచ్చు. ఈ నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ మే 6, 2024 గా ఉంది. ప్రీ–ఫైనల్ ఎడిట్ విండో మే 28న ప్రారంభమై జూన్ 3, 2024తో ముగుస్తుంది. ఫైనల్ ఎడిట్ విండో జూన్ 7న ప్రారంభమై జూన్ 10, 2024న ముగుస్తుందని అభ్యర్థులు గుర్తుపెట్టుకోవాలి.

**నీట్ పీజీ 2024 నోటిఫికేషన్ వివరాలు:**

నీట్ పీజీ అడ్మిట్ కార్డు 2024 జూన్ 18న అందుబాటులోకి వస్తుంది. నీట్ పీజీ పరీక్షను 2024 జూన్ 23న నిర్వహించి, 2024 జూలై 15న ఫలితాలను ప్రకటిస్తారు. ఇంటర్న్‌షిప్ పూర్తి కావడానికి కటాఫ్ తేదీ 2024 ఆగస్టు 15గా ఉంది.

# కేసీఆర్ ఇంటి పక్కన క్షుద్రపూజల కలకలం

### ఖాళీ ప్రదేశంలో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు

### ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం

### భయాందోళనలో స్థానికులు



హైదరాబాద్, ఏప్రిల్ 16 (తీన్మార్ న్యూస్): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటి పక్కన క్షుద్రపూజలు కలకలం రేపాయి. హైదరాబాద్ నందినగర్ లోని కేసీఆర్ ఇంటి పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు కనిపించాయి. అక్కడ ఓ బొమ్మ, నిమ్మకాయలు, మిరపకాయలు, కవర్ లో నల్ల కోడి దాని ఈకలు, కుంకుమ వంటి ఆనవాళ్లు అక్కడ ఉండటం కలకలంగా మారింది. గత రాత్రి ఈ క్షుద్రపూజలు చేయగా ఈ విషయాన్ని గమనించిన స్థానికులు, కేసీఆర్ సెక్యూరిటీ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. తమకు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే కేసీఆర్ నివాసానికి అత్యంత సమీపంలో ఈ క్షుద్రపూజలు చేసింది ఎవరు.. అనేది సంచలనంగా మారింది. అయితే ప్రస్తుతం కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో అధికారం కోల్పోవడం, కీలక నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండటం, కవిత అరెస్ట్ వంటి అంశాలు బీఆర్ఎస్ కు ఎదురుదెబ్బలుగా మారాయి. ఈ నేపథ్యంలో ఇటీవల తెలంగాణ భవన్ కు వాస్తు మార్పులను సైతం చేపట్టారు. ఇంతలో కేసీఆర్ నివాసానికి అత్యంత సమీపంలో క్షుద్రపూజల అనవాళ్లు కనిపించడం హాట్ టాపిక్ గా మారింది. ఇది ఎవరు చేశారు.. ఎందుకు చేశారు.. అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రముఖులు నివాసం ఉంటే ఈ ప్రాతంలో క్షుద్రపూజల అనవాళ్లు కనిపించడంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పని చేసిందెవరూ అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది.

# ఇన్ని రోజులు డ్రంక్ అండ్ డ్రైవ్.. ఇక ముందు డ్రగ్స్ అండ్ డ్రైవ్

**మొదటి పేజీ తరువాయి**

పోలీస్ స్టేషన్లకు పంపింది. ఈ పరికరం సాయంతో డ్రగ్స్ వినియోగించే వారిని గుర్తించే విధానంపై సిబ్బందికి శిక్షణ ఇచ్చింది. ఇప్పటికే కొన్ని ఠాణాల పరిధిలో తనిఖీలు మొదలయ్యాయి. గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాలు వినియోగించారనే అనుమానం వచ్చిన పక్షంలో ఈ కిట్ ద్వారా మూత్ర పరీక్ష నిర్వహిస్తామని పోలీసులు తెలిపారు. పరికరంలో రెండు ఎర్ర గీతలు కన్పిస్తే నెగటివ్ గా, ఒకటే గీత కన్పిస్తే పాజిటివ్ గా పరిగణిస్తామని వెల్లడించారు.

# బాబా రాందేవ్, బాలకృష్ణల ప్రవర్తనను తప్పుపట్టిన సుప్రీం కోర్ట్

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 16 (తీన్మార్ న్యూస్): కోవిడ్ వ్యాక్సినేషన్, ఆధునిక వైద్యాన్ని హేళన చేస్తూ పతంజలి సంస్థ రిలీజ్ చేసిన యాడ్స్ విషయంలో బాబా రాందేవ్, బాలకృష్ణలు కోర్టు కేసు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. మంగళవారం సుప్రీంకోర్టు ధర్మాసనం ముందు ఆ ఇద్దరూ హాజరయ్యారు. గత వారం కూడా హాజరైన ఆ ఇద్దరిపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మంగళవారం కూడా జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. యోగా గురించి మీరు ఎంతో మంచి చేశారని, దాని పట్ల మేం గౌరవం ఇస్తున్నామని బెంచ్ తెలిపింది. బహిరంగంగా క్షమాపణ చెప్పేందుకు తాము రెడీగా ఉన్నామని ఆ ఇద్దరూ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రతిష్టను దిగజార్చడం తన ఉద్దేశం కాదు అని రాందేవ్ అన్నారు. ఆ ఇద్దరి ప్రవర్తనను కోర్టు తప్పుపట్టింది. ఆయుర్వేద గొప్పతనం గురించి చెప్పేందుకు ఇతర వైద్య విధానాలను ఎందుకు తక్కువ చేశారని ధర్మాసనం అడిగింది. చట్టం అందరికీ ఒక్కటే అని జస్టిస్ అమానుల్లా పేర్కొన్నారు. దానిక బదులిస్తూ భవిష్యత్తులో జాగ్రత్తగా ఉంటానని బాబా రాందేవ్ తెలిపారు. మిమ్మల్ని క్షమిస్తామని మేం చెప్పడం లేదు, మీ గత చరిత్రను చూసి మీ పట్ల గుడ్డిగా ఉండలేమని, కానీ మీరు చెప్పిన క్షమాపణ గురించి ఆలోచిస్తామని, మీరేమీ అమాయకులు కాదు అని, కోర్టులో జరుగుతున్న పరిణామాల పట్ల మీకు తెలిసి ఉంటుందని జస్టిస్ కోహ్లీ అన్నారు. ఈ కేసు విచారణను ఏప్రిల్ 23వ తేదీకి వాయిదా వేశారు.

# గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ



**మొదటి పేజీ తరువాయి**

ఉపాధిపై ఆధారపడి ఉన్నాయని కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, గల్ఫ్ ఎన్ఆర్ఐ కార్మిక సంఘాల నేతలు హాజరయ్యారు.

**రూ.5 లక్షల ఆర్థిక సాయం**

గల్ఫ్ కార్మికుల సహాయార్థం ప్రజా భవన్ లో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తాం. సీనియర్ ఐఏఎస్ నేతృత్వంలో ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తాం. ఉపాధి కోసం వెళ్లిన వారి వేతనాలు, బాగోగులు కూడా చూసుకోవాలి. ఓవర్సీస్ కార్మికుల కోసం పిలిప్పీన్స్, కేరళలో మంచి విధానం అమల్లో ఉంది. కొన్ని దేశాలు, ఇతర రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేస్తున్నాం. పూర్తి స్థాయి అధ్యయనం తర్వాత సమగ్ర విధానం రూపొందిస్తాం. రైతు బీమా తరహాలోనే గల్ఫ్ కార్మికులకు బీమా అందిస్తాం. గల్ఫ్ కార్మికుల ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇస్తాం. జూన్, జులైలో పాలసీ డాక్యుమెంట్ విడుదల చేస్తాం. అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# కస్టడీలో ఉన్న ఢిల్లీ సీఎం అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 16 (తీన్మార్ న్యూస్): లిక్కర్ మద్యం పాలసీ కేసులో తీహార్ జైల్లో జ్యూడీషియల్ కస్టడీలో సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. తన షుగర్ లెవల్స్ పడిపోతున్నాయని, క్రమం తప్పకుండా తనిఖీ చేసేందుకు వారానికి మూడుసార్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తన రెగ్యులర్ డాక్టర్‌ను సంప్రదించేందుకు అనుమతి కావాలని కోరుతూ రౌస్ అవెన్యూ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. అరెస్టుకు ముందు సీఎం కేజ్రీవాల్‌ను పరీక్షించే వైద్యులతో వర్చువల్ కన్సల్టేషన్‌ను అనుమతించాలని కేజ్రీవాల్ తరుపు న్యాయవాది కోర్టును కోరారు. ఈడీ కస్టడీ సమయంలో కేజ్రీవాల్ బ్లడ్ షుగర్ లెవల్ 46కి పడిపోయిందని తెలిపారు. అయితే కేజ్రీవాల్ అభ్యర్థనను ఈడీ వ్యతిరేకించింది. తీహార్ జైల్లో అటువంటి రోగులకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయని, అందులో ఉండి కూడా ట్రీట్మెంట్ తీసుకోవచ్చని వాదించింది. నేను నా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని అనుకుంటుంటే ఈడీ ఎందుకు వ్యతిరేకిస్తోంది అని కేజ్రీవాల్ తరపు న్యాయవాది ప్రశ్నించారు. దీంతో కేజ్రీవాల్ విజ్ఞప్తికి సమాధానం ఇచ్చేందుకు తమకు తగిన సమయం కావాలని ఈడీ తరుపు న్యాయ వాది కోర్టును కోరారు. ఈ కేసు తదుపరి విచారణ ఏప్రిల్ 18న మధ్యాహ్నం 2 గంటలకు రూస్ అవెన్యూ కోర్టులో జరగనుంది.

# రైతుబంధు, దళిత బంధు పథకాల్లో కమీషన్లు తీసుకోలేదు



హైదరాబాద్, ఏప్రిల్ 16 (తీన్మార్ న్యూస్): రైతుబంధు, దళిత బంధు పథకాల్లో తాను కమీషన్లు తీసుకున్నట్లుగా నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేస్తానని కడియం శ్రీహరి సవాల్ విసిరారు. బుధవారం ఆయన వరంగల్‌లో మీడియాతో మాట్లాడుతూ తనపై మాజీ మంత్రి రాజయ్య, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వ అండను చూసుకుని రూ.వందల కోట్ల అక్రమార్జనకు పాల్పడ్డారని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్ వద్ద పల్లా రాజేశ్వర్ రెడ్డి రూ.104 కోట్ల మేర కమీషన్ తీసుకున్నారని ఆరోపించారు. ఆయనలా తాను అధికారాన్ని చూసుకుని వర్సిటీ, మెడికల్ కాలేజీలు తెచ్చుకోలేదంటూ చురకలంటించారు. మనబడి–మన ప్రణాళిక కాంట్రాక్టులు కూడా పల్లా తమ్ముడికే ఇప్పించుకున్నారని ఆరోపించారు. ఇక గతంలో స్టేషన్ ఘన్‌పూర్ విషయానికి వస్తే దళితబంధు పథకంలో రాజయ్య పెద్ద ఎత్తున కమీషన్లు తీసుకున్నారని పేర్కొన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి భూ కబ్జాలకు పాల్పడ్డారంటూ పలు స్టేషన్లలో కేసులు కూడా నమోదు అయి ఉన్నాయని అన్నారు.

# ఈ నెల 18న ఎంపీ అభ్యర్థులకు బి ఫామ్ అందజేయనున్న కేసీఆర్

**మొదటి పేజీ తరువాయి**

అధినేత చేతుల మీదుగా ఎంపీ అభ్యర్థులు అందుకోనున్నారు. ఈ మేరకు అదే రోజు జరిగే సు–దీర్ఘ సమీక్షా సమావేశంలో ఎన్నికల ప్రచారం, తదితర వ్యూహాలకు సంబంధించి అధినేత సమగ్రంగా చర్చించనున్నట్లు సమాచారం. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ అభ్యర్థులతో పాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, జెడ్పీ చైర్మన్లు, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు, పార్టీ ముఖ్యులు పాల్గొంటారు. కాగా ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను నమ్మి మోసపోయినామని చింతిస్తున్న తెలంగాణ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని తిరిగి కోరుకుంటున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్నది. తమ హక్కులు కాపాడబడాలంటే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని తెలంగాణ ప్రజలు నిర్ణయించుకుంటున్నట్టు సర్వేలు కూడా స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణ ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా అధినేత కేసీఆర్ ప్రచార సరళిని రూపొందించనున్నారు. ఇప్పటికే జరిపిన బహిరంగ సభలకు విపరీతమైన ప్రజా స్పందన వెల్లువెత్తుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు మరింత చేరువకావాలని అధినేత కేసీఆర్ నిర్ణయించారు. కాంగ్రెస్ తెచ్చిన కరువుకు అల్లాడుతున్న రాష్ట్ర రైతాంగం వద్దకు వెళ్లి వారి కష్ట సుఖాలను తెలుసుకోవడానికి, వారికి భరోసానివ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏప్రిల్ 18వ తేదీ గురువారం నాడు జరగనున్న ఈ సమావేశంలో అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్ పై చర్చించి తుది నిర్ణయం తీసుకొనున్నారు.

# సివిల్స్ ఫలితాల్లో సత్తా చూపిన పాలమూరు మట్టి బిడ్డ

**మొదటి పేజీ తరువాయి**

అనుబంధ కాలేజీ మిరాండ హౌస్‌లో జియోగ్రఫీలో డిగ్రీ పూర్తి చేశాను. ఇక డిగ్రీ చదువుతున్న సమయం లోనే సివిల్స్ మీద దృష్టి సారించాను. దీంతో, రోజుకు 12 నుంచి 14 గంటల పాటు కష్టపడి చదివాను. ఆంత్రో పాలజీ ఆప్షనల్ సబ్జెక్ట్‌గా ఎంచుకున్నాను. ఇందుకు హైదరాబాద్ లోనే కోచింగ్ తీసుకుని పకడ్బందీగా చదివాను. అయితే ఈ ఫలితాల్లో మూడో ర్యాంకు వస్తదని ఊహించ లేదు అని తెలిపారు. సామాజిక సేవ చేయాలనే తపన తనలో చిన్నపటి నుంచే ఉందని ఈ క్రమం లోనే సివిల్స్‌పై దృష్టి సారించి సాధించినట్లు అనన్య రెడ్డి తెలిపారు. తమ కుటుంబంలో సివిల్స్ సాధించిన తొలి అమ్మాయిని తానేనని చెప్పారు. తన తండ్రి సెల్ఫ్ ఎంప్లాయ్ కాగా అమ్మ గృహిణి అని తెలిపారు. కాగా %ఖూూజ% ప్రిలిమ్స్, మెయిన్స్ లో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఫలితాలు విడుదల చేశారు. సివిల్స్ 2023 పరీక్ష ఫలితాల్లో ఆదిత్య శ్రీవాత్సవకు ఫస్ట్ ర్యాంక్ రాగా, అనిమేష్ ప్రదాన్ రెండో ర్యాంకు, దోనూరి అనన్య రెడ్డి మూడో ర్యాంకు, పీకే సిద్ధార్థ్ రామ్ కుమార్ నాలుగో ర్యాంకు, రుహానీ ఐదో ర్యాంకు సాధించారు. మొత్తం 1,016 మందిని యూపీఎస్సీ సెలక్ట్ చేయగా..జనరల్ కేటగిరిలో 347, ఈడబ్ల్యూఎస్ 115, ఓబీసీ 303, ఎస్సీ కేటగిరి కింద 165, ఎస్టీ కేటగిరి కింద 86 మందిని ఎంపిక చేశారు.

# ఒక్క రామభక్తుడిపై పోలీసుల లాఠీ దెబ్బ పడద్దు

**మొదటి పేజీ తరువాయి**

ఒక్క రామభక్తుడిపై పోలీసుల లాఠీ దెబ్బ పడకుండా చూసుకోలని సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డికి రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ వీడియోను విడుదల చేసిన రాజాసింగ్.. 2010 నుంచి శ్రీరామ శోభయాత్ర నిర్వహిస్తున్నామని అయితే యాత్ర కొనసాగే కొన్ని ప్రాంతాల్లో పోలీసులే కావాలని రామభక్తులను తోయడంతో పాటు లాఠీలతో కొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈసారి కొత్త ప్రభుత్వం, కొత్త కమిషనర్ ఉన్నారని.. అందువల్ల శోభయాత్రలో రామభక్తులపై పోలీసుల లాఠీ దెబ్బ పడకుండా చూసుకోవాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

# అవినీతి అధికారులపై దూకుడు పెంచిన ఏసీబీ

**మొదటి పేజీ తరువాయి**

మరీ చిక్కించుకుంటోంది ఏసీబీ. తెలంగాణలో ప్రతి నాలుగు రోజులకు ఒక ట్రాప్ కేసు నమోదు అవుతున్న పరిస్థితి. రాష్ట్రంలో అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించగా వంద రోజుల్లో ఏకంగా 55కి పైగా ఏసీబీ కేసులు నమోదు అయ్యాయి. అన్ని శాఖల్లో అవినీతి అధికారులపై ఏసీబీ ఫోకస్ పెట్టింది. పట్టుబడుతున్న వారిలో పోలీస్, రెవెన్యూ శాఖ టాప్ లిస్ట్‌లో ఉన్నారు. పది రోజుల్లో పలువురు పోలీసులు కూడా ఏసీబీ ట్రాప్‌లో చిక్కుకున్నారు. మీర్‌పేట్ ఎస్సై, మాదాపూర్ ఎస్సై, స్టేషన్ రైటర్, అసిఫాబాద్ ఎస్సై ఏసీబీ వలలో పట్టుబట్టారు. లంచం తీసుకుంటున్న అధికారుల ఆస్తులను కూడా ఏసీబీ పరిశీలిస్తోంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లోనూ లోతుగా దర్యాప్తు సాగుతోంది. హెచ్ఎండీఏ శివ బాలకృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి జగజ్యోతి, ములుగు ప్రభుత్వ అధికారి తస్లీమా, తాసిల్దార్ రజినిపై ఆదాయానికి మించిన ఆస్తులు కేసులు నమోదు అయ్యాయి. 1064 టోల్ ఫ్రీ నెంబర్‌ను 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలనే అధికారులు చూస్తున్నారు. ఒకే రోజు ముగ్గురు అధికారులను ఏసీబీ ట్రాప్ చేసింది. ఒకే రోజు ఎస్సై, డీసీపీ అసిస్టెంట్ డైరెక్టర్, ఆర్టీసీ డీఎంలను ఏసీబీ ట్రాప్ చేసింది. వీటితో పాటు గొర్రెల పంపిణీ మోసాలు, హెచ్ఎండీఏ టౌన్ ప్లానింగ్ అధికారుల అక్రమాలపైనా ఏసీబీ దర్యాప్తు చేపట్టింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఆరోగ్యమే అసలైన సంపద

మద్యం తాగే అలవాటు సరదాగా మొదలవుతుంది. తర్వాత అది అలవాటుగా మారుతుంది. అప్పుడు మన శరీరంలో ఉత్పత్త అయ్యే డోపమైన్, ఎండార్ఫిన్ లాంటి హార్మోన్‌లు మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తుంది. చివరకు పూర్తిగా బానిసను చేస్తుంది. నేటి సమాజంలో మద్యం, మత్తు పదార్థాల వినియోగం విచ్చలవిడిగా పెరుగుతోంది. ధనవంతులు, యువత, సామాన్యులు అనే తేడా లేకుండా దానికి బానిస అవుతున్నారు. మత్తులో హత్యలు, అత్యాచారాలు, ఘర్షణలకు పాల్పడుతున్నారు. చిన్నపెద్ద, ముసలిముతక, నెలలు నిండిన పసిమొగ్గల నుంచి పండుముదుసలి వాళ్లపై అఘాయిత్యాలకు బరితెగిస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో కిరాణా దుకాణాల మాటున విచ్చలవిడిగా బెల్టు షాపులు నడుపుతున్నారు. దాంతో ఉదయం మొదలుకొని అర్ధరాత్రి దాకా యువత, ప్రజలు జోరుగా తాగుతున్నారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయడానికి మద్యం నిషేధించాలి. డ్రగ్స్ రవాణాను అరికట్టాలి. కఠిన నిబంధనలు, చట్టాలు అమలు చేయాలి. హత్యలు, అత్యాచారాలు 90% వీటి మూలంగానే జరుగుతున్నాయి. ప్రభుత్వం ధనార్జన ధ్యేయాన్ని పక్కనపెట్టి మద్యాన్ని పూర్తిగా రూపుమాపాలి. దానికి యువత, ప్రజలు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా నడుంబిగించాలి. పచ్చని పల్లెల్లో కుటుంబాల మధ్య మద్యం మహమ్మారి కలహాలు సృష్టిస్తోంది. సాఫీగా సాగే కాపురాల్లో చిచ్చుపెడుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తోంది. దేశానికి వెన్నెముకయిన యువత గ్రంథాలయాల్లో ఉండాల్సిన వారు.. మద్యం దుకాణాల్లో ఉంటూ మత్తులో తిరుగుతున్నారు. దానికి తోడు గంజాయి, డ్రగ్స్‌కు బానిస అవుతున్నారు. ఇవి హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు, ఘర్షణలకు దారితీస్తున్నాయి. సమాజ శ్రేయస్సు, గ్రామాల అభివృద్ధి, యువత, ప్రజల భవిష్యత్ దృష్ట్యా బెల్ట్ షాపులు నిషేధించాలి. మద్యం షాపుల నిర్వహణను నిర్వాహకులు స్వచ్ఛందంగా విరమించుకోవాలి.

ప్రజల ఆర్థిక, ఆరోగ్య అంశాలను దృష్ట్యా మద్యాన్ని ప్రభుత్వం రూపుమాపాలి. దానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలి. మద్యపాన నిషేధం విధించిన గ్రామాలను ఆదర్శంగా తీసుకొని పల్లెలు అభివృద్ధి వైపు బాటలు వేయాలి. దేశానికి పల్లెలు పట్టుగొమ్మల లాంటివి. దేశాభివృద్ధిలో వాటి భాగస్వామ్యం కీలకం. అలాంటి పచ్చని పల్లెల్లో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. గ్రామాల్లో ఉపాధి పేరిట కిరాణా దుకాణాలు ఏర్పాటు చేసి అందులో విచ్చలవిడిగా అర్ధరాత్రి వరకు మద్యం విక్రయిస్తు న్నారు. ముందు కిరా ణం.. లోన మందు పురాణం నడిపిస్తున్నారు. ఎప్పుడూ అందుబాటులో ఉండడంతో రాత్రి, పగలు తేడా లేకుండా తాగేసి ఆరోగ్యంపాడు చేసుకుంటున్నారు. అంతేకాక దాని వల్ల కొన్ని కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయి. కుటుంబ, సంసార కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఇతర సమస్యలు ఉన్నవారు వాటిని మర్చిపోవడం కోసం మద్యానికి బానిసలవుతున్నారు. తాగడం వల్ల ఉన్న సమస్యల నుంచి ఉపశమనం కలగవచ్చు, వాటిని మర్చిపోవచ్చు అనుకునేవారు అధికం. అది ఎంత మాత్రం నిజం కాదు. మద్యం అలవాటుతో మరిన్ని ఎక్కువ ఇబ్బందులు, కష్టాలను మనం కొని తెచ్చుకునే ప్రమాదం ఉంటుంది. రక్తంలో ఆల్కహాల్ పెరిగాక మాటల్లో, నడకలో మార్పు వస్తుంది. అవయవాల మధ్య సమన్వయం తగ్గుతుంది. సోయి లేకుండా కిందపడిపోతాం. ఆలోచన విచక్షణ కోల్పోతాం. జీర్ణాశయంలోని మద్యం సరిగ్గా జీర్ణం అవ్వదు. మెదడు, కాలేయం, శరీర ప్రతి అవయవానికీ చేరుతుంది. అదే విధంగా ఆల్కహాల్ ముందుగా ఎసిటాల్డిహైడ్ గా విడిపోతుంది. ఎసిటాల్డిహైడ్ ఆ తర్వాత ఎసిటిక్ ఆమ్లంగా మారి, అనంతరం కార్బన్‌డయాక్సైడ్‌గా విడిపోతుంది. ఎసిటాల్డిహైడ్ వల్ల కాలేయం దెబ్బతింటుంది. హెపటైటిస్, కాలేయ క్యాన్సర్ వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, చివరకు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందని వైద్యనిపుణులు చెప్తున్నారు. భార్య, అభంశుభం తెలియని చిన్నారులు, తల్లిదండ్రులు, కుటుంబీకులు, పెళ్లీడుకొచ్చిన పిల్లలు జీవితాంతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న వయసులోనే భర్తను కోల్పోయిన భార్య, పసి మొగ్గలుగా ఉండగానే తండ్రిని కోల్పోయిన పిల్లల దయనీయ పరిస్థితి మాటల్లో చెప్పలేనిది. వాళ్లు ఆర్థిక, మానసిక, సామాజిక వ్యత్యాసం, వివక్ష ఎదుర్కొంటారు. తాగి ప్రమాదాల్లో గాయపడి, మరణించి తల్లిదండ్రులకు శోకం మిగిలిస్తున్నారు. పాతకక్షలు ఏవైనా ఉంటే.. స్నేహితులు, బంధువులు, ఇతరులను హత్యలు చేస్తున్నారు. కుటుంబ సభ్యులను, భార్య పిల్లలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇంకా చెప్పాలంటే కుటుంబంలో ఆలనా పాలనా, పోషణను కొందరు గాలికి వదిలేస్తున్నారు. ఏ కారణం చేతనైనా మద్యానికి బానిస అయిన యువతను, పురుషులను కుటుంబ సభ్యులు ఎప్పటికప్పుడు కనిపెట్టాలి. స్నేహితులు, బంధుమిత్రులు వాళ్లకి మంచి చెడులు వివరించాలి. మద్యం అనర్థాలు, అపాయాల గురించి కౌన్సిలింగ్, అవగాహన కార్యక్రమాలతో వాళ్లను మార్చే ప్రయత్నం చేయాలి. దీనికి తోడు సామాజిక దృక్పథంతో సమాజం సైతం వారిని మంచి మార్గంలో నడిపించేలా చొరవ చూపాలి. ముఖ్యంగా పూర్తి మద్యపాన నిషేధానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చి అమలు చేస్తే బాగుంటుంది. పల్లెల్లో బెల్ట్ షాపులను నిర్మూలిస్తే మంచింది. దాంతో ఆరోగ్యవంతమైన దేశం- ఆరోగ్యవంతమైన యువ సంపద సిద్ధిస్తుంది.

# ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

**- మీడియా సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక వెల్లడి**

రంగారెడ్డి, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): పార్లమెంటు ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ పై మంగళవారం రాజేందర్ నగర్ ఆర్ఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శశాంక మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం మార్చి 16న షెడ్యూల్ వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని తెలిపారు. ఏప్రిల్ 18 నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందని, రాజేందర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయం లో ఏప్రిల్ 18వ తేది నుండి 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. మే 13న పోలింగ్,జూన్ 4న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. జూన్ 6వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు.

చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గం కింద చేవెళ్ల, రాజేంద్ర నగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, పరిగి, వికారాబాద్, తాండూర్ అసెంబ్లీ సెగ్మెంట్లు వస్తాయని తెలిపారు. 7 నియోజక వర్గాలలో 29 లక్షల 28 వేల 186 మంది ఓటర్లు ఉన్నారని అన్నారు. 2 వేల 824 పోలింగ్ కేంద్రాలు, 53 సహాయక పోలింగ్ కేంద్రాలు మొత్తం 2 వేల 877 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. పోలింగ్ సిబ్బంది 13 వేల 443 మంది పీవోలకు ఏపీవో, ఓపిఓలు ఉన్నారని తెలిపారు. సెక్టోరల్ అధికారులు 259 మంది ఉన్నారని ఒక్కో సెక్టోరల్ అధికారి





11 పోలింగ్ కేంద్రాలు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. మొదటి ర్యాండమైజేషన్ నిర్వహించి పీవోలకు ఏపీవో, ఓపిఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం,వివి ప్యాట్లకు మొదటి ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఫామ్ 12 అందజేసి వారు ఓటు హక్కువినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఉన్న దగ్గరే రిసెప్షన్ సెంటర్ కూడా ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రం చేవెళ్ల లోని బండారి శ్రీనివాస్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీ నందు ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ సెంటర్ వద్ద స్ట్రాంగ్ రూమ్స్ కూడా ఉంటాయని స్ట్రాంగ్ రూమ్స్ వద్ద బారికేడ్లు,సివిల్ పనులు, కావలసిన వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 85 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధులకు,40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు, అత్యవసర విధులు నిర్వహించే సిబ్బందికి ఫామ్ 12 డి అందజేసి ఓటు హక్కు వినియోగించేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలో ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీములు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి నగదు, మద్యం పంపిణీలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో నగదు 2 కోట్ల 61 లక్షల 31వేల 708,4 లక్షల 18 వేల 700 విలువ గల 5.30కిలోల వెండి,1 లక్ష 28 వేల 533 విలువ గల ఫ్యాబ్రీక్స్, 69 లక్షల 51 వేల 215 విలువ గల 12591.63 లీటర్ల మద్యం,3కోట్ల 28లక్షల 99 వేల 481 విలువ గల 732.452 కిలోల డ్రగ్స్/నార్కోటిక్స్ సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎఆర్ఓ లు జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరుగుతుంది అని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎంసీసీ, సర్వేలెన్స్ బృందాలను, ప్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎంసీఎంసీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని, నోడల్ అధికారులను నియమించామని అన్నారు. పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణలో పోలింగ్ నిబంధనలు,మాక్ పోల్ నిర్వహించే విధానం,పోలింగ్ రోజు నిర్వర్తించవలసిన విధులపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పిఓలు, ఎపిఓలు, ఓపిఓలు, పోలీస్ సిబ్బంది అందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించే వారిపై సంబంధిత చట్టాలను అనుసరిస్తూ కేసులు నమోదు చేస్తామని అన్నారు. కోడ్ ఉల్లంఘన గురించి ప్రజలు నేరుగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని, అలాగే సీ-విజిల్ యాప్ ను కూడా ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచిందన్నారు. ఈ యాప్ ద్వారా కోడ్ ఉల్లంఘన అంశాలు లైవ్ ఫోటోలు, వీడియోలు తీసి ఈ సీ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఎన్నికల నియమావళి అమలు తీరు పర్యవేక్షణకై జిల్లా స్థాయిలో ఇంటెలిజెన్స్ కమిటీని నెలకొల్పామని తెలిపారు. 85 ఏళ్ళు పైబడిన వృద్ధులు, దివ్యంగ ఓటర్లు ఇంటి నుండి ఓటు వేసే వెసులుబాటు ఉందని, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన ఐదు రోజుల లోపు, అంటే ఏప్రిల్ 22వ తేదీ లోపు 12-డి ఫారం భర్తీ చేసి బీ ఎల్ ఒలకు ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ మేరకు ముందస్తుగానే వారికి బీఎల్ఓ ల ద్వారా 12 - డీ ఫారంలు అందజేయబడతాయని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలతో పాటు,ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. పరిస్థితులను బట్టి పోలింగ్ నాటికి వీటి సంఖ్య మారే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రజలు తగిన ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదుతో ప్రయాణించ వద్దని, తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆ కమిటీకి తగిన ఆధారాలు సమర్పించినట్లయితే గ్రీవెన్స్ కమిటీ వాటిని పరిశీలించి నగదు విడుదల చేస్తుందని తెలిపారు. తనిఖీ బృందాలకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత శాసన సభ ఎన్నికలలో తమ సహకారం అందించిన విధంగానే ఈ పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందించాలని పాత్రికేయులను కోరారు. ఈ యొక్క విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డిఆర్ఓ సంగీత,ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ రాములు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పదేళ్లు రామరాజ్యం కాదా లేక రాక్షస రాజ్యమా..?

**- త్వరలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ**
**- గల్లి నుండి ఢిల్లీ దాకా దీవించి ఆశీర్వదించండి**
**- ఎంపీ గా గెలిపిస్తే సేవకుడిగా కార్యకర్తగా పనిచేస్తా**
**- జర్నలిస్టులను అన్ని రకాలుగా ఆదుకుంటాం**
**- ఓట్ల కోసం బిజెపి మతం పేరు కులం పేరు**
**- డీకే అరుణ సొంతం అవసరం కోసం ఆడుకుంటాది**
**- అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దు చేస్తా అంటున్న బిజెపి**
**- కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని కాపాడుతాం**
**- రాజకీయ యుద్ధంలో కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలి**
**- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం**
**- పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి**
**- దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**





దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): బీజేపీ మళ్లీ ఏం మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతుందని, ముఖ్యంగా డీకే అరుణ రామరాజ్యం కోసం బిజెపికి ఓటెయ్యాలి అంటున్నారని, గత పదేళ్లు కేంద్రంలో ఉన్నది రామరాజ్యం కాదా లేక రాక్షస రాజ్యమా అంటూ మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని వనపర్తి జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన కొత్తకోట టౌన్, మండల, మదనాపురం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరై పార్లమెంట్ ఎన్నికలపై కాంగ్రెస్ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు, కొత్తకోట, మదనపురం మండలాలకు చెందిన బిఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. గత పదేళ్ళలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, దేవుని అడ్డం పెట్టుకొని నీచ రాజకీయాలకు బీజేపీ పాల్పడుతుందని, బిజెపి నీచ రాజకీయాలను తిప్పి కొట్టాలన్నారు. గత పదేళ్లు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి విద్యార్థులకు, నిరుద్యోగులకు, రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మళ్లీ ఏం మొహం పెట్టుకుని బిజెపి ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని డీకే అరుణ విమర్శించడం అంటే తిన్నింటి వాసాలు లెక్కబెట్టడం లాంటిదని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నబిన్నం చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని త్వరలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ శ్రేణులు అసెంబ్లీలో ఎన్నికల్లో ఆదరించినట్లే పార్లమెంట్ ఎలక్షన్ లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఇందిరమ్మ పాలన అంటే ఇలా మాట తప్పడమేనా

**- పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రామలింగం**
**- యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి**

నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం, మక్తల్ మండలం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న రుద్ర సముద్రం, రాములు ఖానాపూర్, కర్ని, చిట్యాల గ్రామాల్లో పర్యటన చేస్తూ యువతను రైతులను ఆదుకోవాలి అని రామలింగం అన్నారు. అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీల హామీలు ఇచ్చి ఈరోజు వరకు ఒక గ్యారెంటీని మాత్రమే ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి మిగతా ఐదు గ్యారెంటీలను తుంగలో తొక్కిన వ్యక్తి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు పాలమూరు పార్లమెంటు సీటు ఎక్కడ ఓడిపోతానేమోనని భయంతో ముదిరాజులకు మంత్రి పదవి ఇస్తానని చెప్పి ఆశ చెప్పి ఓట్లు దండుకోవడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాడని రామలింగం ఆగ్రహా వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తానని రైతులందరికీ రైతుబంధు ఎకరాకు రూ.15000/- ఇస్తానని, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానని, నూతన పెన్షన్ విధానాన్ని



రూ.4000 పెంచిస్తానని, అందరికీ హామీలు ఇచ్చి చివరికి అధికార పీటమెక్కిన తర్వాత రోజుకో మాట మాట్లాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోవు పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలందరూ ఆలోచన చేసి ఓటు వేయాలని ఆయన అన్నారు. ఇప్పుడు మళ్లీ ముదిరాజుల ఓటు బ్యాంకు మీద దృష్టి సాధించారు. కావున పార్లమెంట్ ఎన్నికల్లో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# యువతి అదృశ్యం



టేక్మాల్, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): యువతి మిస్సయిన సంఘటన టేక్మాల్ మండలం, తంపులూర్ గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. టేక్మాల్ ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం తంప్లూర్ గ్రామానికి చెందిన నాయికోటి సుమలత 19 ఈ నెల 15 తేదీ నాడు అమే తల్లి దండ్రులు సాయంత్రం ఆరు గంటలకు చిన్న కుమార్తెతో కలిసి గ్రామంలోని దుర్గమ్మ గుడి వద్ద నాటకం చూడటానికి వెళ్లారు. ఆ సమయంలో పెద్ద కుమార్తె అయిన సుమలత ఇంటి వద్దనే ఉంది.16 వ తేదీ నాడు ఉదయం 6 గంటల సమయానికి గుడి నుండి తిరిగి వచ్చేసరికి పెద్ద కూతురు సుమలత కనిపించలేదు. సుమలత ఫోన్ కు ఫోన్ చేయగా అది స్విచ్ ఆఫ్ వచ్చింది.చుట్టు ప్రక్కల బందువుల వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. నాయి కోటి సాయిలు తన కూతురు కనిపించడం లేదని మంగళవారం టేక్మాల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఆమె ఇంటి నుండి వెళ్ళినప్పుడు నలుపు రంగు పంజాబీ డ్రెస్ ధరించింది.5" అడుగుల ఎత్తు గుండ్రని ముఖం తెలుపు రంగు కలిగి ఉంటుంది.

# మక్తల్ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే శ్రీహరికి మంత్రి పదవి సీఎం హామీ

**– నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం**

**– సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**



దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): మక్తల్ ఎమ్మెల్యే ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరికి ఆగస్టు 15 వతేదీలోగా మంత్రి పదవి రాబోతుందని చెప్పడంతో మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా అందరూ ఆనందం వెల్లిబుచ్చుతున్నారని కాంగ్రెస్ నాయకులు బి.గణేష్ కుమార్, రాజప్ప గౌడ్, కట్ట సురేష్ కుమార్ గుప్తా, ఏ.రవికుమార్, మందుల నరేందర్, గొల్లపల్లి నారాయణ, కట్ట వెంకటేష్ తెలిపారు. మక్తల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం ఉదయం పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏకైక ముదిరాజ్ ఎమ్మెల్యే, జనాభాలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజులు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో అండదండగా నిలిచారని, త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ముదిరాజులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని రేవంత్ రెడ్డి కోరినట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ తరఫున మెదక్ నుంచి నీలం మధు ముదిరాజ్ బరిలో ఉన్నారని, గత అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ముదిరాజులకు ఒక్క సీటు కూడా కేటాయించలేదని, దీంతో ముదిరాజులు పెద్ద మొత్తంలో అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ముదిరాజులకు కాంగ్రెస్ పార్టీ పూర్తి భరోసా ఇస్తుందని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ముదిరాజులను బిసి–డి నుంచి బీసీ ఏ కు మార్చే ప్రక్రియ ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి లభిస్తే ఎక్కువ స్థాయిలో నిధులు రాబట్టుకొని నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ముదిరాజులతోపాటు ఇతర అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. వాకిటి శ్రీహరికి మంత్రి పదవి కోసం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్న పార్లమెంట్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డికి నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు గొల్లపల్లి నారాయణ, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మన్న, వాకిటి శ్యామ్, పసుల రంజిత్ రెడ్డి, నూరుద్దీన్, శాలం, శంషాద్దీన్, గుంతలి శివకుమార్, మంజూరు ఇలాహి, నరసింహులు గౌడ్, కల్లూరి గోవర్ధన్, రవికుమార్, నాగరాజ్, అసమర్దీన్, ఫయాజ్, మిస్కిన్ నాగరాజు, చందాపురం నరసింహులు, లక్ష్మన్న, రాములు, లక్ష్మన్న, బోయ నరసింహ, సాదిక్, పెద్దింటి మల్లేష్, నరసింహ, సురేష్, వెంకటేష్, శ్రీ యల్, గొల్లపల్లి సూర్యకుమార్, నరేష్, అఫ్రోజ్, పంచలింగాల నాగేష్, హెూటల్ నయోమ్, ఆత్మూరు వెంకట్ రెడ్డి, వడ్డే బాలరాజ్, దీపక్, మాల కట్టే రాములు, శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మకూరు లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం




ఆత్మకూర్, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గం ఆత్మకుర్ మునిసిపల్ కేంద్రంలో శ్రీ సాయి తిరుమల ఫంక్షన్ హాల్లో పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ మరియు బిజెపి నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబ్నగర్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలను మరియు ఆశయాలను ప్రజలు దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు అని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న వారికి మరియు కాంగ్రెస్ పార్టీలో ఉన్న పాత కార్యకర్తలకు కూడా ఎటువంటి వ్యత్యాసం లేకుండా అందరినీ కలుపుకొని న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మహబూబ్నగర్ పార్లమెంటు సెగ్మెంట్లో మన మక్తల్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో చెల్లా వంశీ చందర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ చాలా బలహీనంగా ఉ ందని, కార్యకర్తలు మరియు నాయకులు క్రమశిక్షణతో ఉన్నారని తెలియజేశారు. అదేవిధంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి పార్లమెంటుకు పంపించాలని పాలమూరు ప్రగతికి బాటలు వేయాలని కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా మహబూబ్నగర్ సెగ్మెంట్లో మక్తల్ నియోజకవర్గం ప్రత్యేక స్థానం కల్పిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికలలో ఎమ్మెల్యేల ఎలక్షన్లకు ఏ విధంగా కష్టపడ్డావో అంతకుమించి మన పార్లమెంట్ అభ్యర్థి చెల్లా వంశీ చందర్ రెడ్డి నీ గెలిపించాలని కోరారు. మహబూబ్నగర్లో పార్లమెంట్ అభ్యర్థి విజయం అతి కీలకమైనదని పేర్కొన్నారు. వలసల జిల్లా అయిన పాలమూరును అభివృద్ధి పథంలో నడిపించాలంటే కచ్చితంగా హస్తం గుర్తుకు ఓటేసి





చెల్లా వంశీచందర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జలంధర్ రెడ్డి, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, టౌన్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాస్, అధ్యక్షులు తులసి రాజు యాదవ్, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్లా, ఉట్కూరు మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల, స్పెషల్ ఆఫీసర్ల అధికారుల పాలనలో గ్రామ అభివృద్ధి శూన్యం

**– మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి**



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): గ్రామపంచాయతీ సర్పంచులు పదవి ముగించడంతో పంచాయతీ కార్యదర్శిల స్పెషల్ ఆఫీసర్ల అధికారుల పాలనలో అభివృద్ధి శూన్యం అని పెద్దమందడి మండలం మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దమందడి మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో అభివృద్ధి శూన్యం అన్నారు. గ్రామంలోని వీధిలైట్లు, త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్య, పరకేసిందని మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి అన్నారు. పంచాయతీ కార్యదర్శికి స్పెషల్ ఆఫీసర్ అధికారికి చెప్పిన కూడా పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు. గత సర్పంచి పాలనలో అభివృద్ధి మాత్రమే కనబడుతుంది కానీ సర్పంచుల పదవి ముగించడంతో ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్లకు నియమించడంతో అభివృద్ధికి ఎలాంటి నోచుకోలేదని ఆయన విమర్శించారు. గ్రామంలోని డ్రైనేజ్ కాలువలు మురికి కాలువలు శుభ్రంగా చేయుడం లేదని, అదేవిధంగా గ్రామంలోని వీధిలైట్లు పోయిన కూడా మళ్లీ వీధిలైట్లు బిగించడం లేదని, ఆయన విమర్శించారు. మండలంలోని అన్ని గ్రామాలలో వ్యవస్థ ఇలా ఉందని అన్నారు. జిల్లా అధికారులు స్పందించి గ్రామాల అభివృద్ధి దృష్టి సారించాలని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి పట్టించుకోని పంచాయతీ కార్యదర్శిలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సహకరిస్తామని అన్నారు. అధికారులు స్పందించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.

# పర్లమెంట్ ఎన్నికలకి ఏప్రిల్ 18 నుండి నామినేషన్ లు ప్రారంభం




వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఏప్రిల్ 18 నోటిఫికేషన్ తేది నుండి దరఖాస్తు చేసుకోవచ్చని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి అభ్యర్థుల నోటిఫికేషన్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు.

ఏప్రిల్ 18 న నాగర్ కర్నూలు రిటర్నింగ్ అధికారి ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందనీ, వనపర్తి జిల్లా నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గంలో ఉన్నందున నామినేషన్ లు నాగర్ కర్నూలు జిల్లాలో రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉ ంటుందన్నారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్ ప్రక్రియ ఉంటుందని నామినేషన్ వేయదలచిన అభ్యర్థులు నేరుగా రిటర్నింగ్ అధికారికి గాని లేదా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేవారు హార్డ్ కాపీలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉంటుందన్నారు. అఫిడవిట్ నింపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ధర్మ సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

**– మక్తల్ నియోజకవర్గం పరిధిలో సమావేశం**



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా కో కన్వీనర్ ఈశ్వర్ అధ్యక్షతన జరిగిన ధర్మ సమాజ్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి వల్లిగండ్ల రాకేష్ రాకతో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. వల్లిగండ్ల రాకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలను అని అగ్రవర్ణ పార్టీలు రాజకీయంగా ఎదగకుండా అమాయక ప్రజలను ఓటర్లుగా చూస్తూ వాళ్లతో కాలయాపన చేస్తున్నాయి. కావున స్వశక్తితో స్వధర్మంతో బీసీ ఎస్సీ ఎస్టీలు రాజకీయంగా ఎదగడం కోసమే డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో ధర్మ సమాజ్ పార్టీ ఏర్పాటు అయింది. మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో ఎన్నికల్లో భాగంగా వల్లిగండ్ల రాకేష్ కి బీసీ, ఎస్సీ, ఎస్టీలు మద్దతు తెలిపి మెజార్టీతో గెలిపించి రాజకీయ సమన్యాయాన్ని పంచడాలాని కోరారు. ఓట్లు మావి సీట్లు మీవా అనే నినాదాన్ని తీసుకెళ్తూ రాజ్యాధికారాన్ని సాధించి బిసి ఎస్సీ ఎస్టీలను ఈ రాష్ట్రాన్ని పరిపాలించాలని అన్నారు. అదేవిధంగా వలిగండ్ల రాకేష్ మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాల భాగంగా ప్రతిరోజు ప్రజల మధ్యలో జరుపుతూ ధర్మ సమాజ్ పార్టీని ముందుకు తీసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నాయకులు నరేష్, రెడ్య నాయక్, రాజు, నరసింహ, నారాయణపేట జిల్లా నాయకులు కర్నే బాలరాజ్, గువ్వలి శివరాజ్, బలిజ వీరేష్, అశోక్, అరుణ్, సుధాకర్, వెంకటేష్, ఫార్ల వేణు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

**– పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ**

**– పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము**



పెబ్బేరు, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చురాం అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల విస్తృత సాయి సమావేశంలో బిజెపికి ఓటేసి భరత్ ప్రసాద్ ను గెలిపించాలని కోరారు. ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా అధ్యక్షులు నారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, పార్లమెంట్ ఇంచార్జి ప్రవీణ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు శ్రీశైలం పాల్గొన్నారు. ప్రపంచం మొత్తం విశ్వ గురువు పిలవబడే నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి అవుతారన్నారు.

ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అదేవిధంగా మన దేశం లోకి టెర్రరిస్టులు ఇతర దేశాల అక్రమ చొరబాటుదారులు మన దేశంలోకి రావాలని ఆలోచన చేస్తేనే సగం భయపడే స్థాయికి నరేంద్ర మోడీ మన దేశ భద్రతను అంతలా పటిష్టం చేశారన్నారు. దేశవ్యాప్తంగా ఉ న్న చిన్న సన్నకారు రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు సంవత్సరానికి రూ.6000 రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తున్నారు.

వందే భారత్ రైలు తీసుకొచ్చారన్నారు. విశ్వవిద్యాలయాలు సంఖ్య పెరిగిందన్నారు. అలాగే పరిశ్రమలు వచ్చాయన్నారు. 500 ఏళ్ల నుంచి నిర్మాణం కానీ అయోధ్య రామాలయం ప్రధాని మోడీ నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, సుమిత్రమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మ శామ్యూల్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా ఐటీ సెల్ కన్వీన ర్ విజయ్ కుమార్, మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు కల్పన, పద్మమ్మ, వనపర్తి పట్టణ బూతు అధ్యక్షులు ఇన్చార్జిలు, మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి - పోరాటాల వారధి

**– సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థి ఎండి. జహంగీర్ ను గెలిపించండి**



చిట్యాల, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): నిరంతరం ప్రజల తరపున నిలబడుతూ హక్కుల కోసం పోరాడే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సిపిఐ(ఎం) పార్టీ చిట్యాల మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున చిట్యాల మండలం, గుండ్రాంపల్లి గ్రామంలో జహంగీర్ గెలుపు కోసం సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహత్తర తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సిపిఐ (ఎం) పార్టీ దేశ రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించినదని పేదలు, కసజీవుల తరపున నీతితో, నిజాయితీతో పోరాడుతున్న సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు నీతి, నిజాయితీల గెలుపు నిస్వార్థత, నిబద్ధతతో గెలుపు కమ్యూనిస్టుల గెలుపు ప్రజా పోరాటాల గెలుపు అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి దేశ సమగ్ర అభివృద్ధి, ప్రజాస్వామ్య హక్కులు, లౌకిక విలువలు, రాజ్యాంగం పునాదుల పరిరక్షణ కోసం, దేశ ప్రయోజనాల కోసం కమ్యూనిస్టులు అవసరం అందుకే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద ఓట్లు వేసి సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి జహంగీర్, జోగు లక్ష్మయ్య, బుస్సు లింగస్వామి, కత్తుల నరసింహ, నారంరెడ్డి, గణేష్, లింగస్వామి, వెంకటేష్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.





# స్వర్ణగిరి,ఎల్లమ్మ టెంపుల్ బైపాస్ వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలి

**– దోపిడికి గురవుతున్న గ్రామాలలో పోలీసులను పెట్టాలని డీసిపీ కి వినతి పత్రం**

**– అందజేసిన బీసీ విద్యార్థి సంఘం**



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): భువనగిరి డీసిపీ రాజేష్ చంద్ర ను కలిసి పలు విషయాలపై బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వర్ణగిరి బోనగిరి ఎల్లమ్మ టెంపుల్ బైపాస్ వద్ద ప్రజలు రోడ్డు కాస్ చేసేటప్పుడు ప్రమాదానికి గురవుతున్నందున పోలీస్ పికెట్ ట్రాఫిక్ పోలీస్లను వీకెండ్ లో 20 నుండి 30 వేల భక్తులు రాకపోకలు ఉన్నందున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, భక్తులకు ఎలాంటి ప్రమాదం కలగకుండా చూడాలని, ఎలక్షన్లో ఎక్కువలోనికి గురవుతున్న గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని జిల్లాలో అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని, రాత్రి వేళల్లో గ్రామాలలో దోపిడీకి గురవుతున్నందున పోలీసులను పెట్టాలని పలు విషయాలపై వివరించగా తనంతరం డీసీపీ స్పందిస్తూ తప్పకుండా బైపాస్ వద్ద ట్రాఫిక్ పోలీసులను పెడతామని ఎలక్షన్ లోనికి గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాత్ ఏర్పాటు చేశామని, దోపిడి దొంగలను పట్టుకుని ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోటేశ్వరి, బిజెపి నాయకులు సురేష్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటా

## – వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



పెబ్బేరు, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. 23న నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి నామినేషన్ వేస్తున్న సంధర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నా సందర్బంగా కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. మంగళవారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలాల కార్యకర్తలతో పెబ్బేరు వల్లపురెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకొని, గ్రామ కమిటీలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ అప్పుడు రాజీవ్ చౌరస్తాలో ఏ మాటైతే చెప్పినానో ఇప్పుడు కూడా అదే మాట చెప్తున్నా, ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోకి వచ్చే వారెవరైతే ఉన్నారో వారు మన పార్టీకోసం నిజాయితీగా పని చేస్తారు. నమ్మకంగా ఉంటారని మీకు నమ్మకం కలిగితేనే గ్రామం, మండలం, పట్టణం ఏదైనా సరే పూర్తి నమ్మకంతో నా దగ్గరికి తీసుకొస్తే పార్టీలో చేర్చుకుంటా, ఎంపీ ఎన్నికల్లో మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలి. నేను మంగళంపల్లి గ్రామంలో ఓటేస్తా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అచ్చంపేట నియోజకవర్గంలోని కోటారెడ్డిపల్లె గ్రామంలో మల్లు రవి అన్నకు ఓటేస్తారు. ఎంపీ ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇస్తేనే రానున్న లోకల్ బాడీ ఎలక్షన్లలో బీజేపీ,బీఆర్ఎస్ గాలిలో కలిసిపోతాయి. ప్రస్తుతం పెబ్బేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. కాబట్టి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కాంగ్రెస్ లీడర్లు ప్రొటోకాల్ పాటిస్తూ, నిబంధనలను అనుసరిస్తూ రైతులకు కావల్సిన అన్ని సౌకర్యాలను దగ్గరుండి చూసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్య ఉన్న నాకు తెలియజేస్తే కలెక్టర్,జేసీ తదితర అధికారులతో మాట్లాడి ఇబ్బంది లేకుండా చూస్తానని, గోదాములో అగ్ని ప్రమాదం జరిగి 12.80 లక్షల గన్నీ బ్యాగులు కాలిపోవడానికి కారణమైన వారి గురించి పెబ్బేరు చౌరస్తాలో ఛాయ్ డబ్బా దగ్గర ఎరవరినడిగినా ఆ పుణ్యాత్ముల పేరు చెబుతారు. రైతులకు ఆ గన్నీ బ్యాగుల ఇబ్బంది కూడా లేకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, ఇంకో సన్యాసి రెండ్రోజుల కింద ప్రెస్ మీట్ పెట్టి నీళ్లే లేవని,కరువు రావడానికి కాంగ్రెస్ పార్టే కారణమని అబద్దాలు చెబుతున్నారు. వర్షపాతం తక్కువగా ఉంది. కృష్ణా నదిలో ఎన్నికలకు ముందు నీళ్లుండె కానీ అప్పటి వ్యవసాయశాఖ మంత్రి నీతులు చెప్పాల్సిన అవసరం లేదని,ఆయన కావాలని మోటార్లు పెట్టి కేఎల్ఐ నుండి అట్లా అట్లా తిరుగుకుంటూ కెనాల్స్, అక్కడి నుంచి నదిలోకి విడిచి నీళ్లన్నీ నాశనం చేసిండ్రు,

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నీ అబద్దాల కోరు పెబ్బేరు సంత మీద కేసు, వనపర్తిలో ల్యాండు మీద కేసు, గండిపేట కేసు ఇట్లా అన్నీ ఇలాంటివే ఉన్నాయి. నోరు తెరిస్తే అబద్దాలు చెబుతాడు.అన్నీ ఇలాంటివి చేస్తవు కనుక వనపర్తి ప్రజలు నిన్ను తిరస్కరించిండ్రు బహిష్కరించిండ్రు.. ఇంక నువ్వు మూట ముల్లె సర్దుకొని వనపర్తిని విడిచిపెట్టి పోవాలె అని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో పెబ్బేరు ఉమ్మడి మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మల్లురవి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

## – ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): సోమవారం రోజు మంగంపల్లి గ్రామం లో, పెద్దమందడి, కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే సీఎం రేవంత్ రెడ్డి మన్ననలను పొందిన ఎమ్మెల్యేగా మేఘరెడ్డి ప్రత్యేక గుర్తింపును పొందారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్. మల్లురవి పేర్కొన్నారు.

వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి గొప్ప నిబద్ధతగల నాయకుడని, ప్రజలకు మంచి చేయాలనే తపన తప్ప, ఎక్కడ ఎలాంటి ఆలోచన లేని వ్యక్తులలో మేఘారెడ్డి ఒకరిని మల్లు రవి పేర్కొన్నారు.

వనపర్తి నియోజకవర్గంలో మేఘరెడ్డి నిర్వహించే కార్యక్రమాల వల్ల ప్రజలకు ఒక నమ్మకం కలుగుతుందని, ప్రజల నమ్మకాన్ని చూరగొన్న ఏ నాయకుడైన గొప్ప లీడర్ గా తయారవుతాడని ఆయన అన్నారు. నేడు వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఒక శక్తిగా తయారైందని, కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవడం ఎవరివల్ల కాదని ఆయన అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయ నాయకుడిగా, రేవంత్ రెడ్డి ఎదిగితే, వనపర్తి నియోజకవర్గంలో నిరంజన్ రెడ్డికి ప్రత్యామ్నాయంగా మేఘరెడ్డి నిలబడి విజయం సాధించారని ఆయన పేర్కొన్నారు. ఎంపీగా గెలిచిన వెంటనే వనపర్తి నియోజకవర్గాన్ని ప్రత్యేక అసెంబ్లీగా గుర్తింపు తీసుకువచ్చేందుకు మొదటి ప్రయారిటీగా వనపర్తిని తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. భావితరాలకు ఉపయోగపడే విద్య, వైద్యం, భారీ నీటిపారుదల, రైల్వే లైన్, జాతీయ రహదారులు, స్కిల్ డెవలప్మెంట్, ఆర్మీ రిక్రూట్మెంట్స్, రిజర్వ్ పోలీసు, ఆర్మీక్రూట్మెంట్ లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేతో కలిసి చేపడతానని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు పంటల భీమా, రైతు రుణమాఫీని అందించేందుకు సీఎం ప్రణాళికలు సిద్ధం చేశారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే మేగారెడ్డి మాట్లాడుతూ, బిఆర్ఎస్ కట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు పునాదులతో సహా కదిలిపోయిందని, నాడెన్నడో పాలమూరు జిల్లాలో కట్టిన సరళ సాగర్ మాత్రం నేటికీ చెక్కుచెదరలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే పనులకు ఇదే నిదర్శనం అని ఆయన అన్నారు. అడవిలో ఉన్న ఆలయంలో ఉన్న రాముడి గొప్పదనం రాముడిదేనని కేవలం బీజేపీ పార్టీ మాత్రమే రాముడు పేరు చెప్పుకొని తన రాజకీయ మనుగడను కొనసాగిస్తుందని అలాంటి పార్టీని నమ్మి మనం మోసపోకూడదని ఆయన అన్నారు. నన్ను గెలిపించిన విధంగానే డాక్టర్.మల్లు రవి ని కూడా ఎంపీగా గెలిపిస్తే ఇద్దరం కలిసి వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇదివరకే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. అదేవిధంగా కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇటు తెలంగాణ, అటు భారతదేశం కూడా సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే మేఘరెడ్డి అన్నారు. రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మాది కూడా డబల్ ఇంజన్ సర్కార్ అవుతుందని, డబల్ ఇంజన్ సర్కార్ను ఆశీర్వదించాలని కోరారు. మన ఎంపీ అభ్యర్థి మల్లు రవి ని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వనపర్తి జిల్లా పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి & హైకోర్టు ఏజీపీ ఈ సందర్భంగా ఖిల్లాఘనపురం మండలం, అల్లమాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మల్లు రవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇన్చార్జి & హైకోర్టు ఏజీపీ డి.హంసు వర్మ మాట్లాడుతూ, రాజకీయ సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడు, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల కష్టసుఖాలు తెసుకుంటూ మన మధ్యలో ఉండే, మన ప్రాంత నాయకుడు నాకు డాక్టర్ మల్లు రవి ని చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించగలరని వనపర్తి జిల్లా పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి & హైకోర్టు ఏజీపీ డి. హంసు వర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పార్లమెంటరీ ఎన్నికల ఇంచార్జ్ & హైకోర్టు ఏజీపీ డి.హంసు వర్మ, పెద్దమందడి ఖిల్లాఘనపురం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు, యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసిన ఎంపీవో శ్రీరామ్ రెడ్డి



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల పరిధిలోని స్కూల్ తండాలో మంగళవారం జాతీయ ఉపాధి హామీ పనులను ఎంపీఓ శ్రీరామ్ రెడ్డి పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలకు ఎండలు ఎక్కువ ఉండడంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

అదే విధంగా గట్ల ఖానాపూర్ లో నర్సరీని సందర్శించి పరిశీలించారు మొక్కలకు ఉండకుండా ప్రతిరోజు ఉదయం సాయంకాలం నీరు పట్టాలని అన్నారు. ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలన్నారు. గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలన్నారు అదేవిధంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో శుభ్రంగా ఉంటే గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడి వైఎస్ ఎంపిపి గా భారతీని ఏకగ్రీవంగా ఎన్నిక



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల వైఎస్ ఎంపిపి గా భారతి ని ఏకగ్రీవంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గత పోయిన నెలలో వైయస్ ఎంపీపీ రఘు ప్రసాద్ ను ఎంపీపీ గా ఎన్నుకోవడంతో వైస్ ఎంపీపీ ఖాళీగా ఉండడంతో ఎన్నికల అధికారి ఆర్డిఓ పద్మావతి పాల్గొన్నారు. ఏడు మంది ఎంపీటీసీలు హాజరు కావడంతో గౌరాయకుంట తండా ఎంపీటీసీ భారతిని బలపరిచారు. మరియు మిగతా ఎంపీటీసీ కూడా భారతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వైస్ ఎంపీపీ భారతి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలోని తహశీల్దార్ వెంకటేశ్వర్లు. ఎంపిఓ శ్రీరాంరెడ్డి, ఎంపీటీసీ లు రఘు ప్రసాద్, దామోదర్, సాయి భార్గవి, ఇందిరమ్మ, గిరమ్మ, అంజమ్మ, చెన్నమ్మ,మరియు వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

## – కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు



రామన్నపేట, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 17న భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని పార్లమెంట్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దూలం వెంకటరమణ, రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగి మల్లారెడ్డిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జిపి గార్డెన్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. శాసనసభ ఎన్నికల మాదిరిగానే మండల వ్యాప్తంగా 509 బూత్ కమిటీల ద్వారా 800 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపుకై సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఓట్లతో గెలుపు తధ్యమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ భారీ మెజార్టీ సాధించారని నేడు కూడా



గెలుపొందడం ఖాయమని అన్నారు. గతంలో ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. కేవలం సోషల్ మీడియా ద్వారానే ప్రచారం చేసుకుంటూ హంగు ఆర్భాటాలకే తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులగా పనిచేసి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో ఎంపీపీ పూస బాలామణి, ఎంపీటీసీ మాదూరి జ్యోతి, నాయకులు పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, నాయకులు గంగుల వెంకట రాజి రెడ్డి, జినుకల ప్రభాకర్, కూనూరు సాయి కుమార్ గౌడ్, గుత్తా నర్సిరెడ్డి, పున్న జగన్మోహన్, మేడి రవిచంద్ర, వనం చంద్రశేఖర్, గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేశం, బత్తుల కృష్ణ గౌడ్, పున్న రమేష్, ఎండి అక్రమ్, సాల్వేర్ లింగం, బండ లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో పలువురి చేరికలు

## – కండువ కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ బిర్లా





రాజాపేట, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం లోని పలువురు బిఆర్ఎస్ నాయకులు, ప్రతినిధులు మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజపేట మండలం బేగంపేట మాజీ జెడ్పిటిసి, సింగల్ విండో డైరెక్టర్ జెల్ల బిక్షపతి గౌడ్, మాజీ సింగల్ డైరెక్టర్ జిట్ట మల్లారెడ్డి, ప్రస్తుత పాల సంఘం చైర్మన్ సత్తయ్య అనుచరులు, కుర్రారం గ్రామం నుండి మాజీ సర్పంచ్ పాండవుల లక్ష్మణ్ గౌడ్, మాజీ పాల సంఘం చైర్మన్, తాజా మాజీ ఉపసర్పంచ్ బూత్కూరి నరసింహారెడ్డి తన అనుచర వర్గం ముక్కెర నాగేశ్వర్ రెడ్డి, ఆలేటి దామోదర్ రెడ్డి, బూరుగు స్వామి, పాండవుల బసవయ్య గౌడ్, పాండవుల లక్ష్మణ్ గౌడ్, రాగుల నవీన్, తరిగొప్పుల సురేష్, ఊట్కూరి వేణు, రవీందర్ లు పార్టీలో చేరారు. మరియు గౌడ సంఘం మండల ఉపాధ్యక్షుడు గోపాల్ గౌడ్ దూది వెంకటాపురం, చల్లూరు కు చెందిన ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్ తన అనుచర వర్గంతో కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించిన బీర్లా ఐలయ్య కృతజ్ఞతలు చెప్పారు. రాజపేట మండల శాఖ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, నిమిలా కేదారి గౌడ్, సిలువేరు బాలరాజ్ గౌడ్, బుడిగ పెంటయ్య, రాంజీ నాయక్, పాండవుల బసవరాజ్ గౌడ్, బాల్ద చంద్రయ్య, బూరుగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఎంపీ టిక్కెట్టుకు కూడా మాదిగలు అర్హులు లేరా...?

## – మాజీ మంత్రి, సీనియర్ నాయకులు మోత్కుపల్లి నరసింహులు



ఉస్మానియా యూనివర్సిటి, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంపీ స్థానాల్లో ఎంపిగా పోటీ చేసేందుకు ఒక్క మాదిగా కూడా అర్హులు లేరా అని మాజీ మంత్రి, సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహ్మలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ రంగాల్లో తమ వాటాను పొందకపోవడంతో మాదిగలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క వ్యక్తి కోసం మాదిగలకు ఎంపీ సీట్లను కేటాయించకపోవడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో 16 పార్లమెంట్ నియోజకవర్గాల్లో గెలుపు ఓటమిలను నిర్ణయించే మాదిగలను కాంగ్రెస్ పార్టీ దూరం చేసుకోవడం సరైంది కాదన్నారు. దీని మూలంగా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోతుందన్నారు. మాదిగల హక్కులు, రాజకీయ వాటా కోసం ఎంతో మంది మాదిగ మహానీయులు ఉద్యమాలు చేస్తున్నప్పటికి సరైన గుర్తింపు ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. నాగర్ కర్నూల్, వరంగల్, పెద్దపల్లి ఎంపీ నియోజకవర్గాల్లోనే కాకుండా మిగత స్థానాల్లో కూడా పోటీ సామర్థ్యం గల మాదిగలు ఉన్నారని అన్నారు. మాదిగల ఆగ్రహానికి కాంగ్రెస్ పార్టీ బలి కావద్దని అన్నారు. మాదిగలను మనుషులుగా గుర్తించాలని, మాదిగలైన మాత్రాన తక్కువ చూడవద్దని అన్నారు. మాదిగలకు అన్యాయం జరుగుతుంటే మాట్లాడకుండా ఉండలేనని అన్నారు. 40 ఏళ్ళ రాజకీయాల్లో ఏ నాడు స్వలాభం కోసం రాజకీయాలు చేయలేదని, నేడు మాదిగలకు అన్యాయం జరుగుతుంటే మాట్లకుండా ఉండలేకపోతున్నా అన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా మాట్లాడడం లేదని మాదిగను వదులుకుంటే కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోకుండా మాట్లాడుతున్నానని చెప్పారు. తప్పుడు నిర్ణయాలను అదిష్టానం మానుకోని, మాదిగలకు రెండు పార్లమెంట్ స్థానాలను కేటాయిస్తే రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవలం చేసుకుంటుందని స్పష్టం చేశారు.

# బిజెపి మేనిఫెస్టోలో బీసీల డిమాండ్లు లేకపోవడం విచారకరం

## – బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్



రాజాపేట, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): బిజెపి ప్రకటించిన మేనిఫెస్టోలో దేశ జనాభాలోని 60 శాతం జనాభా గల బీసీల ఉసే లేకపోవడం బాధాకరంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాలు గడుస్తున్నా నాటి నుండి నేటి వరకూ బడుగు బలహీన వర్గాలకు సకల రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల చిరకాల కోరిక ఐన బీసీ రిజర్వేషన్లు పెరుగుదల, బిసి కులగణన, మహిళా బిల్లులో బీసీ మహిళలకు వాటా కల్పించుట, బీసీల సమగ్ర అభివృద్ధికి సంబంధించి ఏ అంశాలు కూడా మేనిఫెస్టో లో చేర్చకపోవడం చూస్తుంటే బీసీలను అణిచివేయాలనె కుట్రలకు ఆజ్యం పోస్తుంది అన్నారు. బీసీల సంక్షేమాన్ని విస్మరించే పార్టీలకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు.

# చిన్నమందడిలో బిజెపి పార్టీ ఎన్నికల ప్రచారం

## – పాల్గొన్న బీజేపీ మండల అధ్యక్షుడు తిరుపతయ్య



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రబారి కండే హరి ప్రసాద్ పాల్గొని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ని పెద్దమందడి మండలంలో ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కార్యకర్తలకు నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కే తిరుపతయ్య ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాస్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ జిల్లా కార్యదర్శి ముప్పూరి చెన్నయ్య, మండల జనరల్ సెక్రెటరీ రాము, అదేవిధంగా సోషల్ మీడియా కన్వీనర్ జి వెంకటేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధమ్మ, మండల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురుమ సంఘం మండల కమిటీని సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజాపేట, ఏప్రిల్ 16(తీన్మార్ న్యూస్): కురుమలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం సమానమైన వాటా దక్కాలనె లక్ష్యంతో గత రెండు మాసాలుగా గ్రామ స్థాయిలో పార్టీలకతీతంగా కురుమలందరిని సమీకరించి నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి నూతన మండల కమిటీని ఎన్నుకున్న నేపథ్యంలో నూతన అధ్యక్షుడు వస్పరి సుధాకర్, మరియు కార్యవర్గాన్ని మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమల్లో చదువుకున్న యువతరం ముందుకు నడిచి భవిష్యత్ తరాలకు బాటలు వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ చీర మహిపాల్, గౌరవ అధ్యక్షులు పుప్పాల నర్సయ్య, కురుమ సంఘం నేతలు బింగి



కరుణాకర్, కోరె వీరయ్య, బీదన నరేందర్, మాయకోటి రాజు, చెట్కురి కుమార్, బైర పాండు, దయ్యాల శ్రీను, బండ లింగయ్య, మాపు భాస్కర్, ఎమ్మ శ్రీను, కాకల్ల ఉపేందర్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

## – ఆప్ సదస్సులో వక్తలు

హైదరాబాద్: రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షతన హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని దేశాన్ని రక్షించండి' అనే అంశంపై ఆప్, టీజేఎస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోకపోతే ప్రజలు ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా మారుతందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను పట్టించుకోకుండా భావోద్వేగాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నదని విమర్శించారు. బీజేపీ విధానాల కారణంగా ఏ దేశంలో లేనంత అసమానతలు నెలకొన్నాయని చెప్పారు. దేశంలో రాజ్యాంగం రక్షించబడాలన్నా ప్రజాస్వామ్యం పరిరక్షింపబడాలన్నా ఇండియా కాపాడాబడాలన్నా బీజేపీ ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ ప్రధాన కార్యదర్శి ఎన్. రమేశ్, ఆర్థిక నిపుణులు డి.పాపారావు, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్ పర్సన్ ఒబేదుల్లా కొత్వాల్,




ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డాక్టర్ అన్సారీ, ఎం.ఎ.మజీద్, మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమున గౌడ్, అధికార ప్రతినిధులు ఫణిభూషణ్, జావేద్ షరీఫ్, దివ్యాంగ విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, మైనారిటీ కమిటీ కన్వీనర్ ఆఫ్జల్, డాక్టర్స్ విభాగం కన్వీనర్ డాక్టర్ లాఖ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ మరింత సమన్వయంతో పనిచేస్తాం: తెలుగు రాష్ట్రాల సీఎస్‌లు

హైదరాబాద్: ఎన్నికలు.. పారదర్శకంగా, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పూర్తయ్యేందుకు మరింత సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు నిర్ణయించాయి.

తెలుగు రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సచివాలయంలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారుల సమన్వయ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ సీఎస్ శాంతి కుమారి, ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. మే 13న పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఇప్పటికే సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించామన్నారు.

"అక్రమ మద్యం, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ వస్తువులు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశాం, శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయి. ఇదే వాతావరణాన్ని పోలింగ్ ముగిసే వరకు మరింత పకడ్బందీగా కొనసాగించేందుకు రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల స్థాయి సమావేశం దోహదపడుతుంది. గోవా, కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి అక్రమ మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులు రాకుండా సరిహద్దుల్లోని చెక్‌పోస్టుల్లో మరింత అప్రమత్తత అవసరం. పోలీసులు 36, అటవీ శాఖ 3, ఎక్సైజ్ 8, వాణిజ్యపన్నుల శాఖ 7 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాయి. 224 ఎన్‌ఫోర్స్‌మెంట్



బృందాలతో 24 గంటలూ పటిష్ఠ గస్తీని ఏర్పాటు చేశాం. తెలంగాణలో తీవ్రవాద ప్రాబల్యం లేదు. ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టుల కార్యకలాపాలు జరగకుండా ఇరు రాష్ట్రాల పోలీసులు, కేంద్ర బలగాలు సమన్వయంతో పనిచేస్తున్నారు'అని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. తెలంగాణతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నామని ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ డీజీపీ రవి గుప్తా, అదనపు డీజీలు శివధర్ రెడ్డి, మహేష్ భగవత్, ఏపీ అదనపు డీజీ డా. శంకబ్రత బాగ్చి, ఏపీ వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా. రజత్ భార్గవ తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్

## – హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే

హైదరాబాద్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపన కోసం చేసిన కృషి మరువలేనిదని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. అణగారిన వర్గాలకు రిజర్వేషన్లను కల్పించి సమసమాజ స్థాపనకు కృషి చేశారని కొనియాడారు. హైదరాబాద్‌లోని తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ హాల్‌లో అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ అనుసరించిన మార్గం నేటికీ ఆదర్శనీయంగా ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సామ్ కోషి అన్నారు. ప్రపంచంలో పలు దేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకున్నప్పుడు అంబేద్కర్ ఏర్పాటు చేసిన ఆర్‌బీఐ, ఫైనాన్స్ కమిషన్ లాంటివి మార్గదర్శకమయ్యాయన్నారు.

జస్టిస్ గిరిజా ప్రియదర్శిని, జస్టిస్ నగేశ్ భీమపాక ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ప్రసంగించారు. కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మెన్ ఏ.నరసింహారెడ్డి, హెచ్‌సీఏఏ అధ్యక్షులు అయ్యాడపు రవీందర్‌రెడ్డి,



ఏఎస్‌జీ నరసింహ శర్మ, డీఎస్‌జీ గాడి ప్రవీణ్‌కుమార్, పీపీ నాగేశ్వర్‌రావు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు సునీల్‌గౌడ్, మాజీ ఏజీ బీఎస్ ప్రసాద్, హెచ్‌సీఏఏ ఉపాధ్యక్షురాలు ఏ.దీప్తి, కార్యదర్శులు ఉప్పల శాంతిభూషణ్‌రావు, సంజీవ్ జిల్లెల, జాయింట్ సెక్రటరీ వాసిరెడ్డి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

# ఉగ్రవాదులకు రూల్స్ ఉండవు: జై శంకర్

పుణె : గత పదేళ్లలో దేశ విదేశాంగ విధానంలో గణనీయమైన మార్పు వచ్చిందని , ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు ఈ మార్పేసరైన విధానమని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ముష్కరులకు ఎలాంటి నియమాలు ఉండనప్పుడు, దాడులకు ప్రతిస్పందన కూడా అలాగే ఉంటుందన్నారు. మహారాష్ట్ర లోని పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో జైశంకర్ పాల్గొన్నారు.

ఉగ్రవాద ముప్పు, దేశ దౌత్య సంబంధాల వంటి అంశాలపై యువత అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఏయే దేశాలతో సంబంధాలు కొనసాగించడం కష్టంగా ఉందని అడగ్గా, పొరుగున ఉన్న పాకిస్థాన్ అని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించేది లేదని దాయాదిని ఉద్దేశిస్తూ మరోసారి తేల్చి చెప్పారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తమ ప్రయోజనాలకు ఉపయోగిస్తోందని మనం మొదట్నుంచీ స్పష్టంగా ఉంటే అప్పుడు భారత విదేశాంగ విధానం భిన్నంగా ఉండేది. అయితే 2014 నుంచి మన విదేశీ విధానంలో 50 శాతం మార్పు వచ్చింది. అది కూడా ఉగ్రవాదంపై మనం స్పందించే తీరుల్లోనే ముంబై దాడుల తరువాత ఉగ్రవాదంపై భారత్ స్పందించాలని అందరూ అనుకున్నారు. ఆ సమయంలో పాకిస్థాన్‌పై దాడి చేయడం కంటే చేయకపోవడం వల్లే ఎక్కువ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది.



ఒకవేళ 26/11 ముంబై పేలుళ్ల వంటి ఘటన ఇప్పుడు జరిగితే దానికి మనం ప్రతీకారం తీర్చుకోకపోతే, తర్వాతి దాడులను మనం ఎలా నిరోధించగలం? అని జైశంకర్ అన్నారు. సరిహద్దులకు ఆవల మనం ఉన్నాం కదా మనల్ని ఎవరూ టచ్ చేస్తారని ముష్కరులు అనుకుంటున్నారు. అది నిజం కాదని మనం రుజువు చేయాలి. ఉగ్రవాదులు ఎలాంటి రూల్స్ పెట్టుకుని దాడులు చేయరు. అలాంటప్పుడు వారి చర్యలకు ప్రతిచర్యలు కూడా ఎలాంటి నియమాలకు లోబడి ఉండాల్సిన అవసరం లేదు" అని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు.

# లౌకిక శక్తుల గెలుపే దేశానికి రక్ష

## – బీజేపీది మతాల మధ్య చిచ్చురేపే కుట్ర
## – గత ఎన్నికల వాగ్దానాల మాటేమిటి?: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య

నర్సంపేట: గత పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా.. ప్రజల్లో మతాల పేర చిచ్చురేపుతున్న మతోన్మాద బీజేపీని ఓడించి వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) హన్మకొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపంలో కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెలికితీసి పేద ప్రజల అకౌంట్లో జమ చేస్తామన్న బీజేపీ వాగ్దానం అమలుచేయలేదని విమర్శించా రు. అలాగే, రూ.20 కోట్ల ఉద్యోగాలు, రైతుల పంటకు మద్దతు ధర తదితర హామీలను అమలుపరచకపోగా.. ప్రజలపై భారాలు మోపారని విమర్శించారు. వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేయడం కోసం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చారని, వాటికి వ్యతిరేకంగా ఏడాది పాటు రైతులు చేసిన పోరాటంలో సుమారు 750 మంది రైతులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి బీజేపీ యాజమాన్యాలకు కొమ్ముకాసిందని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య బద్ధంగా వివిధ రాష్ట్రాల్లో ఎన్నికైన ప్రాంతీయ పార్టీ ప్రభుత్వాలను విచ్ఛిన్నం చేసే విధంగా ప్రయత్నాలు చేసి ఆ రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రావడానికి కుట్రలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పరిపాలనను ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఈడీ, సీబీఐ, ఐటీ దాడులు చేయించి అక్రమంగా కేసులు బనాయించి జైల్లోకి నెట్టేస్తుందన్నారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలుగా ఉండాల్సిన




లౌకికతత్వం, ఫెడరలిజంపై విపరీతంగా దాడులు చేస్తుందన్నారు. ఈసారి మళ్లీ అధికారం ఇస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. విద్య, వైద్యం, రైల్వేలు, నౌకాశ్రయాలు, విమానయానాలు, బ్యాంకింగ్ రంగం ఒక్కటేమిటి అన్ని రంగాలు.. ప్రయివేటుపరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వామపక్షాల పోరాటాల వల్ల రూపొందిన జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా మోడీ ప్రభుత్వం బడ్జెట్‌లో కోతలు విధిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి బీజేపీకి బుద్ధి చెప్పాలని, ప్రజలందరూ వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ.. కుల, మతాల పేరిట రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మనువాదాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నటువంటి బీజేపీని ఓడించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను గ్రామగ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, అనంతగిరి రవి, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకష్ణ, కందికొండ రాజు, ఎండీ ఫరిదా, రుద్రారపు లక్ష్మి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోర్న్‌విటా 'హెల్త్ డ్రింక్ కాదు'..కేంద్రం సంచలన ఆదేశాలు

హైదరాబాద్ : బోర్న్‌విటాలో చక్కెర స్థాయిలు పరిమితికి మించి అధికంగా ఉన్నాయని ఇటీవల ఎన్‌సీపీసీఆర్ నిర్ధారించిన నేపథ్యంలో కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ వాఖ కీలక అడ్వైజరీని జారీ చేసింది. బోర్న్ విటీ హెల్త్ డ్రింక్స్ కేటగిరి లోకి రాబోదని తెలిపింది. ఈ కేటగిరి నుంచి బోర్న్‌విటాను తొలగించాలని ఈ కామర్స్ కంపెనీలను వాణిజ్య మంత్రిత్వశాఖ ఆదేశించింది. తమ వెబ్ సైట్లు, ఇతర ప్లాట్‌ఫామ్స్ పై బోర్న్‌విటాతోపాటు అన్ని డ్రింక్స్ , బేవరీజులను హెల్త్ కేటగిరి నుంచి తొలగించాలని సలహా ఇచ్చింది. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (సిపిసిఆర్) చట్టం 2005 లోని సెక్షన్ (3) కింద ఏర్పాటైన బాలల హక్కుల పరిరక్షణ సంస్థ ఎన్‌సీపీసీఆర్ (నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్) ఇటీవల సీఆర్‌పీసీ 2005 చట్టం లోని సెక్షన్ 14 కింద విచారణ చేపట్టింది. ఎఫ్ఎస్ఎస్ చట్టం, 2006, మోడర్జ్ ఇండియా ఫుడ్ ప్రయివేటు లిమిటెడ్ సమర్పించిన నియమ, నిబంధనలు హెల్త్ కేటగిరి డ్రింక్స్‌ను నిర్వచించలేదని కేంద్రం




నోటిఫికేషన్‌లో పేర్కొంది. బోర్న్‌విటాలో షుగర్ లెవల్స్ అధికంగా ఉన్నాయని, ఆమోదయోగ్య పరిమితులకు మించి ఎక్కువగా ఉన్నాయని ఎన్‌సీపీసీఆర్ చేసిన పరిశోధనలో తేలిన నేపథ్యంలో కేంద్రం ఈ ఆదేశాలు జారీ చేసింది.

# సోషల్ వార్..మిస్ ఫైర్!

## – వైరలవ్వాలి..బద్నాం చేయాలి
## – గోరంతలు కొండతలుగా చిత్రీకరణ
## – అభ్యర్థులు సైతం వార్ రూమ్‌లు తెరుస్తున్న వైనం
## – పలుకుబడి ఉన్న యూట్యూబర్లు, గ్రూప్ అడ్మిన్ల కోసం వెతుకులాట

హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో సోషల్ మీడియా వేదికగా పొలిటికల్ వార్ అదుపు తప్పుతోంది. ఎదుటి వారి మాటలు, ప్రచారాలు, తప్పొప్పులను పట్టేసి వాటికి మసాలాలు జోడించి కొందరు యూట్యూబర్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారు. గొరంతల్ని కొండంతలుగా చిత్రీకరిస్తూ ప్రత్యర్థి పార్టీలు, అభ్యర్థులపై ఏహ్యాభావం, తమ వారిపై సానుకూల దక్పథం కలిగేలా సినిమా దశ్యాలను, ఫొటోలను జోడించి ఊదర గొడుతున్నారు. ఇందు కోసం పార్టీలతో పాటు అభ్యర్థులు సైతం వార్ రూంలను తెరుస్తున్నారు. పలుకుబడి ఉన్న యూ ట్యూబర్లు, గ్రూప్ అడ్మిన్లతో ఒప్పందాలు చేసుకుంటున్నారు.లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ స్థాయిలోనే కాకుండా, అభ్యర్థులు సైతం వార్ రూంలను తెరుస్తున్నారు. వార్తా పత్రికలు, టీవీ చానళ్లలో ప్రసారానికి వీలులేని బూతులు, వివాదాస్పద వ్యాఖ్యలను సామాజిక మాధ్యమాల్లో యథేచ్ఛగా పోస్ట్ చేస్తున్నారు. రాష్ట్రంలో ఏర్పడ్డ కరువుపై ఆన్‌లైన్ సాక్షిగా రచ్చ జరుగుతోంది. కాలం తెచ్చిన కరువని కాంగ్రెస్ అంటుంటే, ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువని బీఆర్ఎస్ ఏకి పారేస్తోంది. పంటల సాగు, నీటి ఎద్దడి, కరవు, రైతు ఆత్మహత్యలు, తాగునీటి సమస్యలు, ఎండిపోయిన జలాశయాలు, వర్షాభావం తదితర సమాచారం, చిత్రాలు, వీడియోలను పోస్టు చేసి ప్రత్యర్థులకు ఊపిరిసలపకుండా చేస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య సోషల్ మీడియా వేదికగా ప్రచారం పీక్ స్టేజికి చేరుకుంది. మాటల తూటాలు, విమర్శల బాణాలు, బూతుపురాణాలు జోరందుకుం టున్నాయి. గతేడాది చివర్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రచారం తీరు తారస్థాయికి చేరినా.. వ్యాఖ్యల తీవ్రత ఇప్పటిలా లేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. కోర్టు కేసులు, అరెస్ట్‌లకు సంబంధించి పలు చిత్రాలు, వ్యాఖ్యలను కొన్ని పార్టీల నాయకులు యథేచ్ఛగా వినియోగిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ఉన్న అభ్యర్థులు అంది వచ్చిన ఏ ఒక్క అవకాశాన్ని వదులు కోవడం లేదు. ఫలితంగా తెలంగాణలో ఎన్నికల ప్రచారం క్షేత్రస్థాయిలో కంటే సోషల్ మీడియా వేదికగానే ఎక్కువగా యుద్ధ రంగాన్ని తలపిస్తోంది.

యూట్యూబ్ ఛానళ్లకు పెరిగిన గిరాకీ

సోషల్ మీడియా వేదికగా యూట్యూబ్, వాట్సాప్, ఎక్స్ (ట్విట్టర్) ,ఇన్‌స్టాగ్రామ్ తదిత ర సామాజిక మాధ్యమాల్లో ప్రచారానికి స్పందన ఎక్కు వగా ఉండటంతో పార్టీలు, అభ్యర్థులు వాటిపై ఆధార పడుతున్నారు. ఎక్కువ మంది ఫాలోవర్స్ ఉన్న గ్రూపులు,యూట్యూబ్ వార్తా ఛానళ్లకు గిరాకీ పెరిగింది. గత ఎన్నికల్లో కేటీఆర్, రేవంత్‌రెడ్డి తదితర ముఖ్యనేతలు ప్రత్యేక ఇంటర్వ్యూలకు ప్రాధాన్యం ఇచ్చారు. బీజేపీ,కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సొంతంగా వార్‌రూంలు ఏర్పాటు చేసుకొని ప్రచారం చేస్తుండటం తో పాటు ఎంటర టైన్‌మెంట్, పొలిటికల్ కార్యక్రమాల ను ప్రసారం చేసే యూట్యూబ్ ఛానళ్లకు పెద్ద మొత్తాలు ఇచ్చి ఒప్పందాలు చేసుకుం టున్నాయి. వాట్సప్, ఇన్‌స్టా, సిగల్ వంటి సామాజిక యాప్‌లలో ఎక్కువ మంది సభ్యులు ఉన్న గ్రూపుల అడ్మిన్లను కూడా తికిపట్టుకుంటున్నారు.

# శ్రీరామనవమి శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు..

సుల్తాన్ బజార్ : శ్రీరామ నవమి శోభాయాత్రను ప్రశాంత వాతావరణం నిర్వహిం చుకునేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈస్ట్ జోన్ డీసీపీ రావుల గిరిధర్ అన్నారు. బేగంబజార్ ఛత్రి నుంచి సుల్తాన్ బజార్ హనుమాన్ వ్యాయామ శాల వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆనంతరం హనుమాన్ వ్యాయా మశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈ ఏడాది శోభాయాత్ర సుమారు 700 మంది



తో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్, సుల్తాన్ బజార్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాసాచారి, ఆఫ్జల్ గంజ్ ఇన్ స్పెక్టర్ లింగేశ్వర్రావు, నారాయణగూడ ఇన్ స్పెక్టర్ చంద్రశేఖర్. ఎస్ ఐ లు కిరణ్ కుమార్ రెడ్డి, నరేశ్, శ్వేత, మధుసూదన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ట్రైయాంగిల్ ఫైట్

కరీంనగర్: పార్లమెంటు ఎన్నికలపై ప్రధాన పార్టీలన్నీ ఫోకస్ పెట్టాయి.. పెద్దపల్లి లోక్‌సభ స్థానంలో త్రిముఖ పోరు నెలకొంది. మూడు ప్రధాన పార్టీలు ప్రచార స్పీడ్‌ను పెంచాయి. మూడు పార్టీల అభ్యర్థులు ఖరారు అయిన నేపథ్యంలో ప్రచారంలో ఎత్తులు పైఎత్తులు వేస్తున్నాయి. ప్రతి ఒక్కరిని కలిసి ఓటును అభ్యర్థిస్తున్నాయి. ఈ మూడు పార్టీల నాయకులు గెలుపుపై ధీమాని వ్యక్తం చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో మూడు పార్టీల అభ్యర్థులు గత పదిహేను రోజుల నుండి ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి గడ్డం వంశీకృష్ణ, బీఆర్ఎస్ నుంచి కొప్పుల ఈశ్వర్, బీజేపీ నుంచి గోమాస శ్రీనివాస్ బరిలో ఉన్నారు. కాంగ్రెస్ ఇక్కడ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానానలని కైవసం చేసుకుంది. ప్రతిపక్ష పార్టీలు గత అసెంబ్లీ ఎన్నికలలో గట్టి పోటి ఇవ్వలేక పోయాయి. కాంగ్రెస్ టికెట్ విషయంలో మొదట విభేదాలు ఉన్నప్పటికీ తరువాత సద్దుమణిగాయి. ఇప్పుడు లోక్‌సభ పరిధిలోని ఏడుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేస్తున్నారు. ఇక్కడ అత్యధికంగా సింగరేణి కార్మికులు ఉన్న కారణంగా వారి ఓట్లని రాబట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి అన్ని పార్టీలు. వంశీకృష్ణ నాన్న, పెద్ద నాన్న ఈ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. దాదాపుగా అసెంబ్లీ కేంద్రాలతో పాటు, మండల కేంద్రాలు మేజర్ గ్రామ పంచాయతీలలో సమావేశం నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా బీఅర్ఎస్, బీజేపీ పైనా విమర్శలు చేస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ సింగరేణి ప్రైవేటీకరణ చేసేందుకు ప్లాన్ చేశాయని కాంగ్రెస్ నేతలు బలంగా జనంలోకి తీసుకువెళ్తున్నారు. కార్మికుల ఓట్లకు గాలం వేసి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పిస్తున్నారు. అటు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈయన గతంలో సింగరేణి కార్మికుడు కావడంతో సింగరేణి కార్మికుల ఓట్లు తమకే వస్తాయని ధీమాగా ఉన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కొత్త ఉద్యోగాల కల్పన, కార్మికుల సమస్యలను పరిష్కరించమని ప్రస్తావిస్తున్నారు. తమ ఉద్యమం కారణంగానే సింగరేణి ప్రైవేటీకరణ కాలేదని సమావేశాలలో గుర్తు చేస్తున్నారు. ఆరు గ్యారంటీలు అటకెక్కాయని, బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. రైతులకు ఇబ్బందులు వచ్చినా అటువైపు చూడని కాంగ్రెస్ కి గుణపాఠం తప్పదని కొప్పుల విపర్శిస్తున్నారు. బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పూర్తిగా మోదీ హావానే నమ్ముకున్నారు. అయన సామజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉండడంతో గెలుపులో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు. కుటుంబ పార్టీ అయిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు గుణపాఠం తప్పదని అంటున్నారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బీఅర్ఎస్‌కు ఓటు వేసిన వృధా అని విమర్శలు చేస్తున్నారు. ఈ మూడు పార్టీల అభ్యర్థులు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ ప్రచారాన్ని వేడేక్కిస్తున్నారు.

# సమ్మర్ ట్రైన్స్... రెడీ

హైదరాబాద్, : వేసవి ప్రయాణికులతో రైళ్లు ఫుల్ అయిపోయాయి. ఏ ట్రైన్ చూసినా డిక్లైన్ చూపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రైన్‌లో వెళ్లడమంటే సాహసమే అని చెప్పాలి. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకొని దక్షిణమధ్య రైల్వే ప్రత్యేక ట్రైన్స్ వేస్తోంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 15 రైళ్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. రైల్వే ప్రయాణీకులు తాకిడి నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణంగా రైళ్ల సంఖ్యను పెంచారు. 15 ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. వేసవిలో పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక రైళ్లు మే ఒకటో తేదీ నుంచి ఆగస్టు రెండో తేదీ వరకు షెడ్యూల్ వారీగా రాకపోకలు కొనసాగిస్తాయని అధికారులు తెలిపారు.

పాట్నా - సికింద్రాబాద్, హైదరాబాద్ - పాట్నా, దనపూర్ - సికింద్రాబాద్, దనపూర్ - బెంగుళూరు వంటి స్టేషన్ల మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. రైళ్లు, రిజర్వేషన్ వివరాలకు ఎస్‌సీఆర్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు అదనంగా ఏర్పాటు చేస్తున్న రైళ్ల వల్ల ప్రయాణీకులకు ఎంతో మేలు కలుగనుంది. వేసవి సెలవులు నేపథ్యంలో అనేక ప్రాంతాలకు, టూర్లకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. అందుకు అనుగుణంగా రైళ్లు లేకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణీకుల ఇబ్బందులను గుర్తించిన దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తోంది. అదనంగా 15 రైళ్లను నడపాలని నిర్ణయించడం వల్ల వేలాది మంది ప్రయాణీకులు సాఫీగా ప్రయాణం సాగించేందుకు అవకాశం కలుగుతుంది. ప్రతిరోజూ వందలాది మంది ఆయా ప్రాంతాలు గుండా ప్రయాణాలు సాగించడానికి అనువుగా ఈ నిర్ణయం దోహదం చేస్తుందని అధికారులు వెల్లడిస్తున్నారు.

# మండిపోతున్న ఎండలు..

## విద్యుత్ వినియోగం డిమాండ్

ముంబై, ఏప్రిల్ 15, (న్యూస్ పల్స్): వేసవిలో భానుడి వేడి మాత్రమే కాదు.. దాంతోపాటు విద్యుత్తు వినియోగం కూడా పెరుగుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం కోసం వినియోగించే ఎయిర్ కండిషనర్లు మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో రావడంతో ఈ డిమాండ్ నానాటికీ పెరుగుతూ పోతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచే దక్షిణాది రాష్ట్రాల్లో ఎండ వేడి పెరిగిపోగా.. ఈ సీజన్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని భారత వాతావరణ శాఖ సైతం హెచ్చరించింది. ఈ పరిస్థితుల్లో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో విద్యుత్ డిమాండ్ కూడా ఆ మేరకు పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఆ డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో కేంద్ర ప్రభుత్వం 'విద్యుత్ చట్టం ? 2003'లోని సెక్షన్ 11ను ప్రయోగించింది. ప్రత్యేక ? అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్తును ఉత్పత్తి చేసే సంస్థలను నియంత్రించే అధికారాన్ని ఈ సెక్షన్ కేంద్ర ప్రభుత్వానికి కట్టబెడుతోంది. ఆ మేరకు ఏ విద్యుత్తు సంస్థ తమ గరిష్ట సామర్థ్యానికి లోబడి ఎంత మొత్తంలో విద్యుత్తు ఉత్పత్తి చేయాలన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఇప్పుడు దేశంలో పెరిగిన విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని కేంద్రం సెక్షన్ 11ను ప్రయోగిస్తోంది. పెరిగిన విద్యుత్ డిమాండ్‌ను తీర్చడం కోసం గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్‌ల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విద్యుత్ చట్టం 2003లోని సెక్షన్ 11 ప్రకారం అన్ని గ్యాస్ ఆధారిత పవర్ ప్లాంట్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం దేశంలో గ్యాస్ ఆధారిత విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలు ఉపయోగంలో లేవు. డిమాండ్ పెరిగినప్పుడు మాత్రమే వీటి నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేసి కొరత లేకుండా చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సెక్షన్ 11 ఉత్తర్వులు 2024 మే 1 నుంచి జూన్ 30 వరకు విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ అంశాల్లో అమల్లో ఉంటాయి. దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లకు సమానంగా గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్ల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేయాలని నిర్ణయించింది. దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత విద్యుత్తు, గ్యాస్ ఆధారిత విద్యుత్తు రెండూ కూడా ఇతర విధానాల ద్వారా ఉత్పత్తయ్యే విద్యుత్తు కంటే ఖరీదు ఎక్కువ. కొరత ఏర్పడే పరిస్థితులు ఉన్నప్పుడు మాత్రమే ప్రభుత్వం ఈ రెండు రకాల విద్యుత్తును ఉత్పత్తి చేయించి వినియోగదారులకు అందుబాటులోకి తెస్తోంది. దేశీయ విద్యుత్తు అవసరాలు, ఉత్పత్తి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు లెక్కలు వేసే గ్రిడ్-ఇండియా సంస్థ ఈ విషయంలో నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. సెక్షన్ 11 ప్రకారం గ్యాస్ బేస్డ్ పవర్ ప్లాంట్లు ఎంత మేర విద్యుత్తు ఉత్పత్తి చేయాలన్నది గ్రిడ్-ఇండియా నిర్ణయిస్తుంది. ఆ సంస్థ నుంచి వచ్చే ఆదేశాల మేరకు గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలు విద్యుదుత్పత్తి చేయాల్సి ఉంటుంది. ఈ విద్యుత్ ప్లాంట్లలో ఉత్పత్తయిన విద్యుత్తును పంపిణీ లైసెన్సులతో పాటు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (పీపీఏ)లు కుదుర్చుకున్న సంస్థలు తీసుకుంటాయి. అదనపు విద్యుత్తును విద్యుత్ మార్కెట్లో అందుబాటులో ఉంచుతారు. తద్వారా ఒప్పందాలు కుదుర్చుకోని సంస్థలు సైతం గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాల నుంచి ఉత్పత్తయిన విద్యుత్తును వినియోగించుకోగల్గుతాయి. వేసవి విద్యుత్ డిమాండ్ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 'సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ' ఛైర్మన్ అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. కేవలం గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్ల ద్వారా మాత్రమే కాకుండా ఇతర ప్రత్యామ్నాయ చర్యల ద్వారా కూడా విద్యుత్ డిమాండ్‌ను తీర్చాలని ప్రభుత్వం నిర్ణయించి, కొన్ని చర్యలు చేపట్టింది. వేసవిలో జరిగాల్సిన పవర్ ప్లాంట్ల మెయింటెన్సును వర్షాకాలానికి మార్చాలని, తద్వారా మెయింటెనెన్స్ సమయంలో నిలిచిపోయే విద్యుత్తు సమస్యను అధిగమించాలని నిర్ణయించింది. అలాగే ఇప్పటికే ఉన్న వివిధ రకాల విద్యుత్ ప్లాంట్లలో అదనపు సామర్థ్యాన్ని జోడించే పనులు వేగవంతం చేయడం ద్వారా కూడా అధిక డిమాండును అందుకోవచ్చని భావిస్తోంది. మరోవైపు థర్మల్ పవర్ ప్లాంట్లలో తలెత్తే పాక్షిక అంతరాయాలను తగ్గించడం ద్వారా నిరంతర సరఫరాకు వీలు కల్పిస్తోంది. క్యాప్టివ్ జనరేటింగ్ పవర్ స్టేషన్‌ల నుంచి మిగులు విద్యుత్‌ను ఉపయోగించాలని కేంద్రం నిర్ణయించింది. అలాగే పవర్ ఎక్స్ఛేంజ్‌లో మిగులు విద్యుత్తును అమ్మకానికి అందుబాటులో ఉంచడం ద్వారా అవసరమైన రాష్ట్రాలు, విద్యుత్ పంపిణీ సంస్థలు తమ అవసరాల మేరకు కొనుగోలు చేయడానికి వీలుంటుంది. మరోవైపు పూర్తి సామర్థ్యంతో ఉత్పత్తిని అందించడానికి దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లపై సెక్షన్ 11 అమలు చేస్తోంది. జల విద్యుత్ ఉత్పత్తిని పీక్ అవర్స్‌కి మార్చడం, బొగ్గు లభ్యతను నిర్ధారించడానికి సంబంధిత సంస్థలతో ఎప్పటికప్పుడు చర్చలు జరపడం వంటివి కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగమే. పెరుగుతున్న జనాభా, పెరుగుతున్న అవసరాలకు తగ్గట్టు ప్రతి ఏటా విద్యుత్ అవసరాలు పెరగడం సహజమే అయినప్పటికీ.. భారత్ ఆర్థిక వృద్ధి కూడా విద్యుత్ డిమాండ్‌ను ఒక్కసారిగా పెంచేసింది. దేశాభివృద్ధితో పాటు విద్యుత్ గృహోపకరణాల అమ్మకాలు, వినియోగం కూడా నానాటికీ పెరుగుతూ పోతోంది. వేసవి కాలంలో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వినియోగం పెరుగుతుంది. అందుకే కేంద్ర ప్రభుత్వం డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యుత్తు ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది

# ప్లాట్లను చేరువే కబ్జా చేసిందంటూ బాధితులు ధర్నా

అమీన్ పూర్: సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమీన్పూర్ పెద్ద చెరువు ప్లాట్లను ముంగేసిందంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 50 సర్వే నంబర్లలో 5000 మంది బాధితులు ప్లాట్లను కొనుగోలు చేశామని నేడు నీటితో నిండి తమ ప్లాట్లు కనిపించకుండా పోయాయని బాధితులు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 1985 సంవత్సరంలో ప్లాట్లను కొనుగోలు చేశామని అప్పుడు అమీన్పూర్ పెద్ద చెరువు 93.5 ఎకరాల విస్తీర్ణంలో ఉండేదని నేడు 460 ఎకరాలుగా ఎలా అయ్యిందంటూ ప్రశ్నించారు. ఎంతోమంది చెరువులను కబ్జా చేస్తుంటే మా ప్లాట్లను మాత్రం చెరువు కబ్జా చేసిందని తమకు న్యాయం ఎవరు చేస్తారని అన్నారు. నూతన ప్రభుత్వ ఏర్పడింది కాబట్టి సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ తమ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యంగా చెరువుకు ఉన్న తూములను ప్రారంభించి మా ప్లాట్లను మాకు ఇప్పించాలని కోరుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ శాఖ నిమ్మకు నీరెత్తినట్టు తమ సమస్యను పట్టించుకోలేదని ఈ ప్రభుత్వం అయినా తమ సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకున్నారు.

# ఎన్నికల్లోనే కాదు.. ఆర్థిక వ్యవస్థలోనూ రిగ్గింగే !

**- పెరుగుతున్న అసమానతలు**

**- పెద్దలకు వరాలు- పేదలపై భారాలు**

**- కార్పొరేట్ శక్తుల జేబులు నింపుతున్న ప్రభుత్వం**

**- నానాటికీ తీసికట్టుగా మారిన పేదల సబ్సిడీలు**

న్యూఢిల్లీ : అమెరికా ఆర్థిక వ్యవస్థ రిగ్గింగుకు గురైందని కొన్ని సంవత్సరాల క్రితం నోబెల్ బహుమతి గ్రహీత జోసెఫ్ స్టిగ్‌లిట్జ్ వ్యాఖ్యానించారు. అమెరికాలో ఆదాయ అసమానతలు అధికంగా ఉన్నాయని, అత్యంత సంపన్నులైన 1శాతం ప్రజల చేతిలో లెక్కకు మించిన ఆదాయం పోగు పడిందని ఆయన తెలిపారు. మిగిలిన 99శాతం ప్రజల ఆదాయాలు మాత్రం ఎలాంటి ఎదుగూ బొదుగూ లేకుండా స్థిరంగా ఉన్నాయని చెప్పారు. వాస్తవానికి అమెరికాలో మాత్రమే కాదు%ా% మన దేశంలో కూడా ఆర్థిక వ్యవస్థ రిగ్గింగుకు గురవుతోంది. అవును%ా%అమెరికా ఆర్థిక వ్యవస్థ కంటే అధికంగానే. భారత జాతీయాదాయంలో అత్యంత సంపన్నులైన 10శాతం మంది వాటా అమెరికా, చైనా దేశాలలోని అత్యంత సంపన్నులైన 10శాతం మంది వాటా కంటే ఎక్కువగానే ఉంది. కానీ దురదృష్టమేమంటే మన దేశంలోని మెజారిటీ ప్రజలు ఆర్థిక వ్యవస్థ రిగ్గింగుకు గురవుతోందన్న విషయాన్ని గుర్తించడం లేదు. నిరంకుశ శక్తుల పాలనలో ఈ కఠోర వాస్తవం మరుగున పడుతోంది. ఎందుకంటే ఈ శక్తులు దేశ రాజకీయ ముఖచిత్రాన్ని శాసిస్తున్నాయి. ప్రతి విషయంలోనూ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నాయి.

పెరుగుతున్న ఆదాయ వ్యత్యాసాలు

గత 12 సంవత్సరాల కాలంలో అత్యంత సంపన్నులు, అట్టడుగున ఉన్న పేదల మధ్య ఆదాయ వ్యత్యాసం బాగా పెరిగిపోయింది. 2005లో పేద ప్రజలకు సంపదలో

ఎంత వాటా (6.5శాతం) ఉన్నదో 2022లో కూడా అంతే ఉంది. అదే కాలంలో అత్యంత సంపన్నులైన 10శాతం మంది ప్రజలకు సంపదలో వాటా 59.7శాతం నుండి 64.6శాతంకి పెరిగిపోయింది. అంటే 4.9 శాతం పాయింట్లు పెరిగింది. ఇదంతా మధ్య తరగతి ప్రజల నుండి పొందినదే. 1961లో పేద ప్రజలకు జాతీయ సంపదలో 11.4శాతం వాటా ఉంది. అదే సంవత్సరం అత్యంత సంపన్నులైన 1శాతం మందికి 12.9శాతం వాటా, 0.1శాతం మందికి 3.2శాతం వాటా ఉంది. 2022 నాటికి 0.1శాతం ప్రజల సంపద తొమ్మిది రెట్లు పెరిగింది.

కట్టు కథల ప్రచారం

దేశంలో పేదరికమే అతి పెద్ద కులమని పాలకులు చెబుతున్నారు. ఆర్థికవేత్తలు, ప్రభుత్వ అధికారులేమో పేదరికం కేవలం 5శాతానికి తగ్గిపోయిందని కథలు చెబు తారు. సంపదను తిరిగి పంపిణీ చేసినంత మాత్రాన ఆర్థిక అసమానతలు తొలగిపోవని, అసమానత అనేది మార్కెట్ శక్తుల సహజ ఫలితమని, అసలు ఆదాయ అసమానతలు పెద్ద సమస్యే కాదని పాలకులకు వంత పాడుతున్న మీడియా సంస్థలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి.



పేదల కడుపు కొట్టి పెద్దల బొజ్జ నింపి

ప్రభుత్వం చేసే పని ఏమిటి? ప్రజల నుండి పన్నులు వసూలు చేయడం ఆ సొమ్మును ఖర్చు చేయడం. అయితే ఈ పన్నుల వ్యవస్థ ఎప్పుడూ సంపన్నులకే ప్రయోజనకరంగా ఉంటుంది. నిరుపేదలకు నష్టాన్ని, కష్టాన్ని మిగిలిస్తుంది. 2009-10లో మొత్తం వసూలు చేసిన పన్నుల్లో 61శాతం ప్రత్యక్ష పన్నులు, 39శాతం పరోక్ష పన్నులు. 2021-22 నాటికి ప్రత్యక్ష పన్నులు 49శాతానికి తగ్గి పరోక్ష పన్నులు 51శాతానికి పెరిగాయి. వాస్తవానికి పన్నుల భారం సంపన్నుల పైనే అధికంగా ఉండాలి. పేదలపై సాధ్యమైనంత తక్కువ పన్ను భారం మోపాలి. అయితే ప్రభుత్వం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. పేదలు, మధ్య తరగతి ప్రజలపై అధిక భారం మోపుతూ సంపన్నులకు సబ్సిడీలు అందిస్తోంది. ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం పరోక్ష పన్నుల్లో మూడింట రెండు వంతుల ఆదాయం పేద ప్రజల నుండి వస్తున్నదే. ఆ ఆదాయంతోనే ప్రభుత్వం సంపన్నులకు పన్ను రాయితీలు కల్పిస్తోంది.

## పెట్టుబడి వ్యయం పెంచుతూ సబ్సిడీలను తగ్గిస్తూ

%కేంద్రం మూడు ప్రధాన పదులపై ఖర్చులు చేస్తుంది. అవి పెట్టుబడి వ్యయం, సబ్సిడీలు, రక్షణ-దేశ భద్రతపై చేసే వ్యయం. సాధారణంగా పెట్టుబడి వ్యయం కంటే సబ్సిడీలపై పెట్టే ఖర్చు ఎక్కువగా ఉండాలి. కానీ ప్రభుత్వం మాత్రం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. 2016-17 నుండి (కోవిడ్-19 సంవత్సరంలో తప్ప) పెట్టుబడి వ్యయం పెరుగుతూనే ఉంది. సబ్సిడీలపై ఖర్చు తగ్గిపోతోంది. ఈ చర్యల ద్వారా వనరులను సమానంగా పంపిణీ చేయాలన్న సూత్రాన్ని ప్రభుత్వం బేఖాతరు చేస్తోంది. పెట్టుబడి వ్యయం అనేది కార్పొరేట్ ప్రయోజనాలకే ఉపకరిస్తుంది. ఈ పద్దు కింద మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై పెట్టే పెట్టుబడులు అంతిమంగా కార్పొరేట్ శక్తులకు లాభాల పంట పండిస్తాయి. ప్రైవేటు భాగస్వామ్యాన్ని పెంచుతాయి. 2008-09 నుండి 2013-14 వరకూ ప్రభుత్వం పేదలకు ఇచ్చే సబ్సిడీలపై 15.7శాతం ఖర్చు చేసింది. అదే కాలంలో పెట్టుబడి వ్యయంపై 11.7శాతం ఖర్చు చేసింది. అయితే 2014-15 నుండి 2022-23 వరకూ సబ్సిడీలపై సగటు ఖర్చు 12.8శాతంకి తగ్గగా పెట్టుబడి వ్యయం 13.9శాతంకి పెరిగింది. ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రతి రోజూ విధానాలను మార్చేస్తోంది. అసమానతలపై పోరాడాల్సిన ప్రభుత్వం తిరోగమన పన్ను విధానాల ద్వారా సంపన్నుల కొమ్ము కాస్తోంది. భారత్ వంటి పెట్టుబడిదారీ సమాజంలో డబ్బు ఎక్కడ ఉంటుందో అధికారం అక్కడికే చేరుతుంది. దేశంలో ఎన్నికల ప్రక్రియ కూడా అపహాస్యం పాలవుతోంది. వేలంలో ఎక్కువ మొత్తంలో పాట పాడిన వ్యక్తి ఎలాగైతే బిడ్డింగును దక్కించుకుంటాడో ఎన్నికల్లో కూడా పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు చేసిన వారే విజేతలుగా నిలుస్తున్నారు.

# వైశ్య కులంలో మెరిసిన డాక్టర్ సుశ్రుత్ కుమార్

**- మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా**

**- ఆర్యవైశ్య సంఘం,తిరుమల ఎంటర్ప్రైజెస్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ సభ్యుల ఘన సన్మానం**

జగద్గిరిగుట్ట: వైశ్య కులస్తులు వ్యాపారాలలోనే కాకుండా,ఉన్నత చదువులు చదివి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణంగా ఉందని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా అన్నారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో మంగళవారం సాయంత్రం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు,వ్యాపారవేత్త డాక్టర్ బండారు శ్రీనివాస్ గుప్తా, ధనలక్ష్మిల కుమారుడు డాక్టర్ సుశ్రుత్ కుమార్ కార్డియాలజీ విభాగంలో డిఎం.గా రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంక్ (బంగారు పతకం)సాధించిన



సందర్భంగా ఆయనను ఆర్యవైశ్య సంఘం, తిరుమల ఎంటర్ప్రైజెస్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ, కమిటీ సభ్యులు సన్నిహితులు, ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్శి ప్రకాష్ గుప్తా మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని పేద, మధ్యతరగతి ప్రజలతోపాటు వైశ్య సంఘ భవనంలో ఉచితంగా వైద్య సేవలు అందించాలని సంఘం తరపున సహాయ సహకారాలు అందిస్తామని డాక్టర్ సుశ్రుత్ కుమార్‌కు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఇంతటి అరుదైన ఫలితాలు సాధించి తల్లిదండ్రులతోపాటు, జగద్గిరిగుట్ట డివిజన్‌కు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి, మేడ్చల్ జిల్లాకు రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన డాక్టర్ సుశ్రుత్ కుమార్‌ను ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా అభినందించారు.

# కాంగ్రెస్ లో షరా కుమ్ములాటలే

హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో బంపర్ మెజారిటీ తీసుకొస్తామని బీరాలు పలుకుతున్న కాంగ్రెస్ శ్రేణులు వర్గ విభేదాశాలతో తన్నుకుంటున్నారు. కొత్త-పాత నేతల మధ్య సమన్వయలోపంతో రోడ్డెక్కి గగ్గోలు పెడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ కేడర్‌ను సిద్ధం చేస్తున్న నేతలు సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. కేవలం ఒక్క వరంగల్ పశ్చిమ నియోజకవర్గ లో మినహా మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు రచ్చరచ్చ అయ్యాయి. ఆదివారం పరకాల నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లో కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖను ఆహ్వానించకపోవడంతో కొండ వర్గీయులు భగ్గుమన్నారు.. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి తన వర్గాన్ని మాత్రమే ప్రోత్సహిస్తూ కొండ వర్గీలను అనగదొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇరువర్గాలు బాహాబాహికీ దిగారు. మంత్రి కొండా సురేఖ లబ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గీయుల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో మంత్రి కొండా సురేఖ వర్గీయులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో మరింత ఆగ్రహంతో ఊగి పోయిన కొండా వర్గీయులు కొందరు రోడ్డెక్కి ధర్నా నిర్వహించారు. పొరుగు నియోజక వర్గం నుండి పరకాలకు వలస వచ్చినా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిపై నమ్మకంతో గెలిపిస్తే తమను తొక్కేస్తున్నాడని ఆరోపించారు. ఎప్పటినుండో పార్టీ కోసం పని చేస్తున్న వారిని పక్కనపెట్టి తన అనుచర వర్గాన్ని, కొత్తగా పార్టీలో చేరిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. పార్టీ గెలుపు కోసం పనిచేసిన తమకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. పార్లమెంట్ నియోకవర్గ స్థాయి సమావేశానికి జిల్లా మంత్రి ని ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. గతంలో ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా పనిచేసిన కొండా సురేఖను ఆహ్వానించక పోవడం దారుణం అని నిలదీశారుమరోవైపు ఇదే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని పాలకుర్తిలో కూడా వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. దేవరుప్పుల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఝాన్సీరెడ్డి నేతృత్వంలో పార్టీలోకి చేరికలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అనుచరులు ఆందోళనకు దిగారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది.. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఝాన్సీరెడ్డి అక్కడి వెళ్లి పోయారు. మరోవైపు పోలీసులు ఒకవర్గం కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. చూడాలి మరీ లోక్‌సభ ఎన్నికల వేళ పార్టీలోని అంతర్గత కుమ్ములాటలు ఎటువైపు దారి తీస్తాయో..!

# అవినీతిపై సేనాపతి పోరాటం



అవినీతిపై సేనాపతి పోరాటంభారతీయ సినీ రంగంలో కమల్ హాసన్ తనదైన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. డైరెక్టర్ శంకర్ గురించి చెప్పాలంటే కమర్షియల్‌గా భారీ చిత్రాలను అద్భుతం అని అందరూ మెచ్చుకునేలా తెరకెక్కించటంలో సుప్రసిద్ధుడు. ఆయన సినిమాల్లో గొప్ప సామాజిక సందేశం కూడా ఉంటుంది. వీరిద్దరూ చేతులు కలిపారంటే అద్భుతమైన సినిమా మన ముందుకు వస్తుందనటంలో సందేహం లేదు. భారతీయుడు (ఇండియన్) సినిమాతో అది నిరూపితమైంది. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ కలిసి 'భారతీయుడు 2'తో సిల్వర్ స్క్రీన్‌పై మాయ చేయబోతున్నారు. 'భారతీయుడు' బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ కాంబోలో రాబోతున్న ఈ సినిమా కోసం అందరూ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సేనాపతిగా 'భారతీయుడు' చిత్రంతో కమల్ హాసన్ తిరుగులేని విజయాన్ని సాధించారు. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'భారతీయుడు 2' రానుండటంతో మూవీపై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. గ్రిప్పింగ్ కథనంతో ఈ మూవీ మరింతగా ప్రేక్షకులను మెప్పించనుంది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సేనాపతిగా మరోసారి కమల్ హాసన్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయబోతున్నారంటూ అభిమానులు, సినీ ప్రేమికులు, ట్రేడ్ వర్గాలు సహా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణను పూర్తి చేసిన శంకర్ ఇప్పుడు నిర్మాణానంతర కార్యక్రమాలను పూర్తి చేయటంపై దృష్టి సారించారు. మే నెలాఖరున పవర్‌ప్యాక్డ్ ట్రైలర్‌ను చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది. జూన్‌లో భారీగా ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసినప్పటి నుంచి మూవీ ఎలా ఉండబోతుందా అని అందరూ ఎదురుచూస్తున్నారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో 'జీరో టాలరెన్స్' లైన్ ఈ అంచనాలను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లాయి. కమల్ హాసన్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రవివర్మన్ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఎ.శ్రీకర ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్‌గా టి.ముత్తురాజ్‌గా వర్క్ చేస్తున్నారు.

# కొత్త భవిష్యత్ కోసం..



కొత్త భవిష్యత్ కోసం..హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం 'కంగువ'. తమిళ కొత్త సంవత్సరం పూతండు ఫెస్టివల్ సందర్భంగా ఈ సినిమా నుంచి కొత్త పోస్టర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. కత్తి పట్టిన యుద్ధ వీరుడు కంగువ, మోడరన్ వారియర్‌గా సూర్య ఎదురెదురుగా నిల్చున్న పోస్టర్ అందరినీ అలరిస్తోంది.

గతం, వర్తమానం ఢకొంటే కొత్త భవిష్యత్ మొదలవుతుంది అని ఈ పోస్టర్‌లో క్యాప్షన్‌గా రాశారు. దీంతో ఈ కొత్త పోస్టర్ సినిమా మీద మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. పది భాషల్లో తెరకెక్కుతున్న

ఈ చిత్రం త్రీడీలోనూ ప్రేక్షకుల ముందుకు రానుంది. పలు అంతర్జాతీయ భాషల్లోనూ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేయనున్నారు.

# ఓటర్లకు లక్ష్మీ కటాక్షం



ఓటర్లకు లక్ష్మీ కటాక్షంఇప్పటి వరకు తెలుగులో చాలా తక్కువ సెటైరికల్ కాన్సెప్ట్ వచ్చాయి. అందులోనూ పొలిటికల్ సెటైరికల్ కామెడీ మాత్రం ఇంకా తక్కువ వచ్చాయి. ఇప్పుడు అదే తరహాలో ప్రేక్షకులను నవ్వించడానికి 'లక్ష్మీకటాక్షం' సినిమా నుండి డైలాగ్ పోస్టర్‌ని మేకర్స్ రిలీజ్ చ్టేశారు. రాజకీయనాయకులు ఒక ఓటుకి ఇంత డబ్బులు అని నిర్ణయిస్తారు.

కానీ ఈ డైలాగ్ పోస్టర్‌లో ఓటరే తన రేటును తాను నిర్ణయించుకుంటాడు. మహతి ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై వస్తున్న ఈ 'లక్ష్మీ కటాక్షం : ఫర్ ఓట్'కు రచన, దర్శకత్వం సూర్య అందించారు. యు.శ్రీనివాసుల రెడ్డి నిర్మించగా, అభిషేక్ రుఫుస్ సంగీతం అందించారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలకు ప్రతిబింబంగా ఉన్న ఈ డైలాగ్ పోస్టర్‌కు అన్ని వర్గాల ప్రేక్షకుల నుండి విశేషమైన ఆదరణ లభిస్తుంది. సాయి కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న ఈ చిత్రం వినరు, అరుణ్, దీప్తి వర్మ మెయిన్ లీడ్స్‌గా చేస్తున్నారు. ఈ కథా నేపథ్యం మొత్తం తాడిపత్రిలో చిత్రీకరించినట్టు యూనిట్ తెలిపింది. త్వరలోనే సరదాగా ఉండే టీజర్, ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తామని మేకర్స్ పేర్కొన్నారు. చరిస్మా శ్రీకర్, హరి ప్రసాద్, సాయి కిరణ్ ఏడిద, ఆమని తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాతలు: యు. శ్రీనివాసుల రెడ్డి, బి.నాగేశ్వర రెడ్డి, వహీద్ షేక్, కే.పురుషోత్తం రెడ్డి, రచన, డైరెక్టర్: సూర్య, మ్యూజిక్: అభిషేక్ రుఫుస్, డిఓపి: నని ఐనవెల్లి, ఎడిటర్: ప్రదీప్ జే, సౌండ్ డిజైన్: మురళీధర్ రాజు.

# మంచి కంటెంట్‌తో సోలో బాయ్



మంచి కంటెంట్‌తో సోలో బాయ్బిగ్ బాస్ 7 కంటెస్టెంట్ గౌతమ్ కృష్ణ హీరోగా వస్తున్న చిత్రం 'సోలో బాయ్'. సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ పై సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ నిర్మాతగా పి. నవీన్ కుమార్ దర్శకత్వంలో వస్తున్న సినిమా ఇది. గౌతమ్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా మూవీ టీం పుట్టినరోజు వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత చౌదరి మాట్లాడుతూ, 'ఈ సినిమాలో గౌతమ్‌కి తల్లి పాత్రలో చేస్తున్నాను. సెవెన్ హిల్స్ సతీష్ ఈ సినిమాని ఎంతో ప్యాషన్‌తో నిర్మించారు. డిఓపి త్రిలోక్ పనితీరు చాలా బాగుంది. ప్రతి సినిమాకి ఒక ఫీల్ ఉంటుంది అదేవిధంగా ఈ సినిమాలో కూడా ఒక మంచి ఫీల్ ఉంది' అని అన్నారు. 'నాకు ఈ అవకాశాన్నిచ్చిన సెవెన్ హిల్స్ సతీష్‌కి రుణపడి ఉంటాను. చిన్న సినిమా, పెద్ద సినిమా అని ఉండదు మంచి సినిమానే ఉంటుంది. ఇది కూడా ఒక మంచి సినిమా. ఈ సినిమాలో నటించిన పోసాని కృష్ణ మురళి, అనిత చౌదరి, భద్రం, సూర్య చాలా బాగా నటించారు. మా హీరో గౌతమ్ కృష్ణ చాలా బాగా నటించాడు. సాంగ్స్, ఫైట్స్, ఎమోషనల్ సీన్స్ అన్నింటిలోనూ తనదైన శైలితో నటించాడు. ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని డైరెక్టర్ పి.నవీన్ కుమార్ చెప్పారు. ప్రొడ్యూసర్ సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, 'ఈ సినిమా మంచి సినిమా. ఈ సినిమా కోసం మాకు సపోర్ట్ చేసి, కష్టపడి పనిచేసిన ప్రతి ఆర్టిస్ట్‌కి, టెక్నీషియన్‌కి కృతజ్ఞతలు. గౌతమ్ కృష్ణ ఈ సినిమాతో నాకు సొంత తమ్ముడిలాగా సపోర్ట్ ఇచ్చాడు. గౌతమ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు. డైరెక్టర్ నవీన్ చెప్పిన కథ చాలా బాగా అనిపించింది. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులందరికీ నచ్చుతుంది' అని అన్నారు. హీరో గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ, 'సెవెన్ హిల్స్ సతీష్ కుమార్ బడ్జెట్ విషయంలో కూడా ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా మంచి కంటెంట్‌ని తీసుకొస్తున్నారు. నా ఫస్ట్ సినిమా నుంచి బిగ్ బాస్ జర్నీ అలాగే ఇప్పటివరకు నన్ను సపోర్ట్ చేస్తున్న అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అతి త్వరలో టీజర్, ట్రైలర్, సాంగ్స్‌తో మీ ముందుకు వస్తాం. ప్రేక్షకులు అందరూ ఈ సినిమాని ఆదరించి, మంచి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు.

# ప్రతినిధి 2 రిలీజ్‌కి రెడీ



ప్రతినిధి 2 రిలీజ్‌కి రెడీహీరో నారా రోహిత్ నటించిన 'ప్రతినిధి 2' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తపు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వానరా ఎంటర్‌టైన్‌మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్‌లపై కుమార్ రజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్ బొల్లినేని నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్ర టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. నారా రోహిత్ తన ఇంటెన్స్ నటనతో ఆశ్చర్యపరిచారు. మూర్తి రచన, దర్శకత్వంకు మంచి ప్రశంసలు వచ్చాయి.

తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ రైట్స్‌ను డిస్ట్రిబ్యూషన్, ప్రొడక్షన్ సంస్థ అమోఘా ఎంటర్‌టైన్‌మెంట్స్ సొంతం చేసుకుంది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఈ చిత్రం ఈనెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. 10 సంవత్సరాల క్రితం 2014లో ఇదే తేదీన 'ప్రతినిధి' విడుదలై సంచలన విజయం సాధించింది. 'ప్రతినిధి 2' ప్రతినిధి సిరీస్ నుండి వస్తున్న రెండవ ఫ్రాంచైజీ. ఈ సినిమాలో నారా రోహిత్ నిజాయితీ గల న్యూస్ రిపోర్టర్ పాత్రలో కనిపించనున్నారు. సిరీ లెల్లా కథానాయికగా నటిస్తుండగా, దినేష్ తేజ్, సప్తగిరి, జిషు సేన్‌గుప్తా, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

ఈ చిత్రానికి సంగీతం: మహతి స్వర సాగర్, ఎడిటర్: రవితేజ గిరిజాల, డీవోపీ: నాని చమిడిశెట్టి, ఆర్ట్: కిరణ్ కుమార్ మన్నె, స్టంట్స్: శివరాజు, పృధ్వి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కార్తీక్ పుప్పాల.

# మహిళలు కనెక్ట్ అవుతారు



మహిళలు కనెక్ట్ అవుతారుసత్యం రాజేష్ హీరోగా నటిస్తున్న ఫ్యామిలీ ఎమోషనల్ థ్రిల్లర్ 'టెనెంట్'. వై.యుగంధర్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ బ్యానర్ పై మోగుళ్ళ చంద్రశేఖర్ రెడ్డి నిర్మిస్తున్నారు. రవీందర్ రెడ్డి.ఎన్ సహ నిర్మాత. ఈనెల 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ గ్రాండ్‌గా రిలీజ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు.

ఈ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న హీరో ప్రియదర్శి మాట్లాడుతూ,'నటుడిగా రాజేష్ ప్రయాణం, ట్రాన్స్‌ఫర్మేషన్ స్ఫూర్తిదాయకం. ముందు రిలీజ్ చేసిన ట్రైలర్‌తో పాటు ఇప్పుడు రిలీజ్ చేసిన ట్రైలర్ బాగా నచ్చింది. నిర్మాతల కళ్ళలో ఆనందం చూస్తుంటే సినిమా ఎంత అద్భుతంగా వచ్చిందో తెలుస్తోంది. కంటెంట్ చాలా కొత్తగా ఉంది' అని తెలిపారు. 'దర్శకుడు యుగంధర్ ఈ కథని ఎంత అద్భుతంగా చెప్పారో అంతే అద్భుతంగా సినిమాని తీశారు. డబ్బింగ్ చెబుతున్నప్పుడు క్లైమాక్స్‌లో కన్నీళ్లు వచ్చేశాయి. నిర్మాత చంద్రశేఖర్ రెడ్డి ఈ సినిమాని చాలా ప్రేమించి చేశారు' అని హీరో సత్యం రాజేష్ చెప్పారు. దర్శకుడు వై.యుగంధర్ మాట్లాడుతూ, 'ప్రతి ఇంట్లో మహిళలకు కనెక్ట్ అయ్యే కథ ఇది. మహిళలు చూస్తే తప్పకుండా చూడాలని అబ్బాయిలకి చెబుతారు. ప్రేక్షకులకు గుర్తుండిపోయే సినిమా' అని తెలిపారు. "టెనెంట్'.. బలగం, కాంతార లాంటి సహజత్వంతో కూడుకున్న సినిమా. ఇందులో ఎమోషన్ అద్భుతంగా ఉంటుంది' అని నిర్మాత చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

# ఆద్యంతం వినోదభరితం



ఆద్యంతం వినోదభరితంగురు చరణ్, కృష్ణ మంజూష ప్రధాన పాత్రల్లో అభిమాన థియేటర్ పిక్చర్స్ బ్యానర్ నిర్మాణంలో అవినాష్ కుమార్ తీసిన చిత్రం 'కొంచెం హట్కే'. ఈ సినిమాకు కృష్ణ రావూరి కథ అందించారు. ఈనెల 26న ఈ చిత్రం విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా దర్శకురాలు నందినీ రెడ్డి మాట్లాడుతూ, 'ట్రైలర్ చూసి చాలా నవ్వుకున్నాను. ఇంతలా నవ్వుకుని చాలా రోజులైంది. చిత్ర దర్శకుడు అవినాష్ విజన్ కనిపిస్తోంది. కృష్ణ రైటింగ్ బాగుంది. కేఎం రాధాకృష్ణ ఈ సినిమా వెనకాల ఉండటం అదృష్టం' అని తెలిపారు. 'ట్రైలర్ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. కళాతపస్వీ విశ్వనాథ్ వల్లే కొత్త కథ, డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సినిమా తీయాలని అనుకున్నాను. అందుకే టైటిల్ కూడా కొత్తగా పెట్టాం. ఇందులో హీరో హీరోయిన్లుం డరు. పాత్రలే ఉంటాయి. వేరే వేరే ప్రపంచాల్లోంచి వచ్చిన మనుష లంతా కలిసి సినిమా తీసే కాన్సెప్ట్‌తో ఈ మూవీ సాగుతుంది. ఎంతో వినోదాత్మకంగా ఉండేలా సినిమాను తీశాం' అని దర్శకుడు అవినాష్ అన్నారు. రచయిత కృష్ణ రావూరి మాట్లాడుతూ, ' 'కష్టపడితే సక్సెస్ వచ్చిందని కొందరు, లక్ వల్లే సక్సెస్ వచ్చిందని ఇంకొందరు అనుకుం టూ ఉంటారు. కానీ టైం వల్లే అంతా జరుగుతుంది. అన్నీ కలిసి వస్తేనే సక్సెస్ వస్తుంది. కష్టపడితేనే విజయం వరిస్తుంది. బయటి ప్రపంచాన్ని చూస్తే కొత్త పాత్రలు, కొత్త కథలు వస్తాయి. సినిమా ఆద్యంతం నవ్విస్తూనే ఉంటుంది' అని చెప్పారు. గురు చరణ్ మాట్లాడు తూ, 'ఈ చిత్రంలో మాధవ్ పాత్రను పోషించాను. నటుడిగా ఎదగాలనే ప్రయత్నాలు చేసే కారెక్టర్‌లో కనిపిస్తాను. సినిమాలో సినిమా తీయడం బాగుంటుంది.అందరినీ నవ్వించేలాఈ మూవీ ఉంటుంది'అని అన్నారు.

# భిన్న ప్రేమకథ



భిన్న ప్రేమకథగంగిరెద్దుల అబ్బాయి, జోగిని అమ్మాయి ప్రేమలో పడితే ఏం జరిగింది?, ఆ ఊరి దొర, గ్రామ ప్రజలు వీరిపై ఎలాంటి వ్యతిరేకత చూపించారు అనే పల్లెటూరు నేపథ్యంలో సాగే కథాంశంతో వస్తున్న జీరో బడ్జెట్ చిత్రం 'శరపంజరం'. దోస్తాన్ ఫిలింస్, అరుణశ్రీ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌లపై టి. గణపతిరెడ్డి సహకారంతో, మామిడి హరికృష్ణ ఆశీస్సులతో నవీన్‌కుమార్ గట్టు, లయ జంటగా, నవీన్‌కుమార్ గట్టు దర్శకత్వంలో తెరకెక్కించారు. ఈనెల 19న ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం ప్రసాద్ ల్యాబ్‌లో ఈ చిత్రం ట్రైలర్ రిలీజ్‌తోపాటు ప్రీ రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ విచ్చేశారు. టి. గణపతిరెడ్డి మాట్లాడుతూ,'ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తేనే అనేక వర్గాలు, జాతుల ప్రజల నిజజీవితాలు ప్రపంచానికి తెలుస్తాయి. అందరూ ఆదరించాలని కోరుతున్నాను' అని అన్నారు. 'ఈ సినిమా విషయంలో నాకు ఎంతోమంది స్నేహితులు సహకరించారు. గణపతిరెడ్డి రూపంలో ఆ దేవుడే మాకు సహకరించినట్లు అనిపించింది. జీరో బడ్జెట్‌తో కేవలం స్నేహితుల సహకారంతో మొదలు పెట్టిన ఈ యజ్ఞం ఇప్పుడు విడుదలకు రావడం మేం సక్సెస్ అయ్యామనే అనిపిస్తోంది. మల్లిక్ సినిమాను తన భుజాలపై వేసుకుని మాతో కలిసి నడిచారు' అని హీరో, దర్శకుడు నవీన్ గట్టు చెప్పారు.

# మేకప్ మ్యాన్ షూటింగ్ షురూ..

మేకప్ మ్యాన్ షూటింగ్ షురూ..అభిరామ్ మూవీస్ బ్యానర్ పై సీనియర్ మేకప్ మ్యాన్ కుమార్ మెట్టుపల్లి నిర్మాతగా, దివాకర్ యడ్ల దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'మేకప్ మ్యాన్'. నటుడు ధర్మవరపు సుబ్రహ్మణ్యం మేనల్లుడు శ్రీకాంత్ అవుటూరి ఈ చిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. పోలూరు ఘటిక చలం డైలాగ్స్, ఎం ఎం శ్రీలేఖ సంగీతం అందిస్తున్నారు. శనివారం ఈ చిత్ర ప్రారంభోత్సవం ఫిల్మ్ ఛాంబర్‌లో గ్రాండ్‌గా జరిగింది. దర్శకుడు రవి కుమార్ చౌదరి క్లాప్ కొట్టగగా, లయన్ సాయి వెంకట్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. భరత్ పారేపల్లి తొలి షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా హీరో శ్రీకాంత్ కవుటూరి మాట్లాడుతూ,'నాకు కామెడీ అంటే చాలా ఇష్టం. చిన్నప్పట్నుంచీ మామయ్యను చూసి పెరగడంతో సినిమాలపై ఆసక్తి కలిగింది. ఇలాంటి మంచి కాన్సెప్ట్‌తో హీరోగా పరిచయం అవడం చాలా ఆనందంగా ఉంది. ఇది అందరికీ కచ్చితంగా అలరిస్తుంది' అని అన్నారు. 'చిత్ర పరిశ్రమలో మేకప్ మ్యాన్ ప్రాముఖ్యత చాలా కీలకంగా ఉంటుంది. అలాంటి మేకప్ మ్యాన్‌ల జీవితాలను ఇందులో చూపిస్తాము. వాళ్ళ లైఫ్ స్టైల్, వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను ఇందులో చూపించ బోతున్నాం. త్వరలో షూటింగ్ మొదలు పెడుతున్నాం' అని చిత్ర దర్శకుడు దివాకర్ యడ్ల చెప్పారు. నిర్మాత కుమార్ మెట్టుపల్లి మాట్లాడుతూ,'సినిమా నిర్మించాలని ఎప్పటినుంచో ప్లాన్ చేస్తున్నా. ఇన్నాళ్లకు మంచి కథతో ప్రొడక్షన్ స్టార్ట్ చేయడం హ్యాపీగా ఉంది' అని తెలిపారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**